జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 15 సంచిక 317 విశాఖపట్నం | శుక్రవారం 14 జూలై 2023 | 8 పేజీలు | వెల : 5.00

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు పై "వేటు"

**అనుమతులన్నీ ఆమ్యామ్యాల రూపంలోనే**
**జిల్లా వ్యాప్తంగా నిబంధనలు పాటించే పాఠశాలలు అతి తక్కువ**
**విద్యాశాఖ అధికారుల కాసుల వేట**
**తనిఖీలకు వెళ్లే ముందే పాఠశాల యాజమాన్యానికి, సమాచారం**
**నిర్లక్ష్యంగా నిండు ప్రాణాలు పోయేందుకు కారణమై డబ్బుల బేరాలు**
**ఆమ్యామ్యాలపై మోజు.. ప్రైవేటు స్కూళ్ల పై క్రేజు**
**నిబంధనలకు పాతర...,పాత భవనాల్లోనే ప్రవేటుపాఠశాలలు**
**నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు**



బాపట్ల జిల్లా ప్రజాపాలన జూలై 13 : ఆమ్యామ్యాలపై మోజుతో, ప్రవేట్ స్కూళ్ల పై క్రేజుతో, నిబంధనలకు పాతర వేసి, ప్రధాన రహదారులలోనే, ప్రైవేటు పాఠశాలలు నడుస్తూ నే ఉన్నా, విద్యాశాఖ అధికారు లు నిమ్మకు నీరెత్తినట్లు, ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తుండ టం షరా మామూలే. నెలవారీ వారికి అందాల్సిన మామూళ్ళ, వారికి అందితే అధునాతన వసతులు ఉన్నట్లు, కాగితాలై నా రాసి ఇచ్చేస్తారు. పాఠశాల కు అనుమతి లేకపోతే, ఒక రేటు, అనుమతి ఉన్నది కాకుం డా, అదనంగా తరగతులు నిర్వహిస్తే మరో రేటు, నిబం ధనలకు పాతర వేస్తే ఇంకో రేటు..!, ఇవన్నీ విద్యాశాఖలో కొత్తేమీ కాదు. ప్రత్యేకించి ప్రధాన రహదారులలో ఉన్న ప్రైవేటు పాఠశాలలలో, చిన్నారుల బంగారు భవి ష్యత్తుతో, చెలగాటమాడుతు న్నా కూడా, కనీసం విద్యాశాఖ అధికారులు సీరియస్ గా, తీసు కుని తగిన చర్యలు చేపట్టక పోవడం దారుణం.



**పాత భవనాలకే రంగులద్ది..!**

నేడో,రేపో కూలిపోతుందేమో అన్నట్లుగా, శిథిలావస్థకు చేరిన పురాతన భవనంలో, ప్రవేటు పాఠశాలలు నడుస్తూనే ఉన్నా, అధికారులు చోద్యం చూసినట్టు చూస్తూ ఉం డటం, నిర్లక్ష్యానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. ఏకంగా పాత భవనాలకి రంగులద్ది, కొత్త భవనాలుగా చూయించేందుకు, **(మిగతా 2లో..)**

## వర్శిటీ వీసిలతో జగన్ సమావేశం

**విద్యారంగంలో టెక్నాలజీని ఉపయోగించాలని సూచన**



తాడేపల్లి : కాలనుగుణ మార్పులకు అనుగుణంగా విద్యారంగంలోనూ మార్పులు రావాలని ఎపి ముఖ్యమంత్రి జగన్ అభిప్రాయపడ్డారు. తాడేపల్లిలో ఆయన విద్యాశాఖపై సమీక్ష నిర్వహించారు. పాఠశాల విద్య, ఉన్నత విద్యలో కీలక మార్పులకు అడుగులు వేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు, యూనివర్సిటీ వైస్ ఛాన్స్లలర్లతో తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ విద్యారంగంలో టెక్నాలజీని విరివిగా ఉపయోగించాలన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవసరమన్నారు. మార్పులకు ఇప్పుడే నాంది పలకాలన్నారు. ఇందులో భాగంగా విద్యారంగంలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.మన విద్యా విధానం ప్రపంచస్థాయిలో పోటీపడేలా ఉండాలన్నారు. మన ఫ్యాకల్టీ కూడా ఆ స్థాయిలో విద్యను అందించాలని ఆకాంక్షించారు. ఏఐ, వర్చువల్ రియాల్టీ, అగ్మెంటేషన్ రియాల్టీలను బోధనలో ఉపయోగించడంపై ప్రధానంగా చర్చించారు. ఈ సమీక్షకు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ హేమచంద్రారెడ్డి తదితరులు హాజరయ్యారు.

## చంద్రయాన్ 3 విజయవంతం కావాలని కోరుతూ తిరుమలలో పూజలు



తిరుమల / నెల్లూరు.. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) నాలుగేళ్ల తర్వాత శుక్రవారం భూమి ఏకైక ఉపగ్రహంలో చంద్రయాన్‌ను ల్యాండ్ చేయడానికి మూడవ మిషన్‌కు సిద్ధమైంది. చంద్రయాన్-3 ప్రయోగానికి ముందు గురువారం ఉదయం తిరుమలలోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో శాస్త్రవేత్తలు ప్రార్థనలు చేశారు.. ఆలయానికి చేరుకున్న శాస్త్రీయ బృందంలో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. గురువారం ఉదయం ఆలయానికి చేరుకున్న వారి చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో వచ్చాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారి కూడా ఆయన ఆలయానికి రాకను ధృవీకరించారు. అలాగే శ్రీకాళహస్తిలో స్వామిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేయించారు.. అలాగే చంద్రయాన్-3 విజయవంతం కావాలంటూ ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ సూళ్లూరుపేట చెంగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాకెట్ నమూనాను చెంగాలమ్మ అమ్మవారి ముందు ఉంచి, ప్రయోగం సాఫీగా జరగాలని ప్రార్థించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఈసారి చంద్రయాన్ ప్రయోగం సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నామని తెలిపారు. రోవర్ చంద్రుడిపై ఎలాంటి అవాంతరాలు లేకుండా దిగుతుందని భావిస్తున్నామని వివరించారు. భారత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3ని శ్రీహరికోట నుంచి జూలై 14న మధ్యాహ్నం 2:35 గంటలకు ప్రయోగించనున్నారు

## బహుళత్వానికి యూసీసీతో ముప్పు: స్టాలిన్



చెన్నై: ఉమ్మడి పౌరస్మృతిని (యూసీసీ) అమలు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది దేశ బహుళ సాంస్కృతిక నిర్మాణానికి పెనుముప్పుగా పరిణమిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ లౌకిక దేశమని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 29 మైనార్టీల హక్కులకు రక్షణ కల్పిస్తున్నదని చెప్పారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, వ్యవహారాలు, ఉనికిపై యూసీసీ తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. దేశంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక అంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా యూసీసీ అమలుకు యత్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మతాల మధ్య విభజనకు, సామాజిక అలజడులకు ఇది కారణమవుతుందని చెప్పారు. వివిధ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య స్థితిగతులు వేర్వేరుగా ఉంటాయని, అందరినీ ఒకేగాటిన కడుతూ యూసీసీ అమలుచేయడం సరికాదన్నారు. ఈ మేరకు లా కమిషన్ చైర్‌పర్సన్‌కు ఆయన గురువారం లేఖ రాశారు.

## యూపీ తర్వాత ఏపీకే అత్యధిక ప్రాధాన్యత.. నితిన్ గడ్కరీ




తిరుపతి, జులై 13 : దేశంలో యూపీ తర్వాత ఆంధ్రప్రదేశ్ లో జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. తిరుపతిలో గురువారం రూ.2900 కోట్లతో అభివృద్ధి చేయనున్న జాతీయ రహదారుల ప్రాజెక్ట్ కు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు..అంతకు మునుపు తిరుమలలో కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు..అక్కడి నుంచి టిటిడి చిన్నపిల్లల హృదయాలయ ఆసుపత్రిని సందర్శించారు.. అనంతరం పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు..తిరుపతి ఎస్ వి యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు..అవి ఆయన మాటల్లోనే%ా%ఏపీ రాష్ట్రానికి చెందిన ఎంపి లు కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో పనితీరు కనబరుస్తున్నారు. ఏపీలో మూడు మేజర్ పోర్టులు అభివృద్ధి చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. దేశంలోనే విశాఖ పట్నం మేజర్ పోర్ట్ అభివృద్ధి అన్నారు. తిరుపతిలో ఇంటర్నేషనల్ సెంట్రల్ బస్ స్టేషన్ నిర్మాణం, రూ.500 కోట్లతో ఏపీ ప్రభుత్వం - నేషనల్ హైవే సంస్థ మధ్య ఎం.వో యు జరిగిందన్నారు.ఇంటర్నేషనల్ ఆర్క్ టెక్ నిర్మాణం చేస్తామన్నారు. దేశంలో ఏడు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగళూరు - చెన్నై మధ్య అభివృద్ధికి రూ.20 వేల కోట్లతో 260 కి.మీ రహదారి నిర్మాణం చేపట్టామని, వీటిలో 92 కి.మీ ఏపీ గుడిపాల మీదుగా వెళ్తుందన్నారు. చిత్తూరు తచూరు 82 కి.మీ రూ.4,800 కోట్లు, ఢిల్లీ - చెన్నై గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి.. వీటిలో ఢిల్లీ నుంచి ముంబై మధ్య లక్ష కోట్లతో రహదారి నిర్మాణం చేపడుతున్నామన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన పురంధేశ్వరి

**జగన్ పాలనపై పురందేశ్వరి నిప్పులు..**



విజయవాడ: ఎపిలో పాలన అనేది లేదని, అంతా దోపిడీయేనంటూ ఏపీ భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రంగా ఆరోపించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షురాలిగా ఆమె విజయవాడలోని పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, కేంద్రం ఇచ్చేనిధులతోనే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అలాగే రైతు భరోసా పథకంలో సైతం కేంద్ర నిధులతోనే నడుస్తుందని వివరించారు.రాష్ట్రంలో రహదారులను చూస్తే చాలని ఎపి పాలన ఎలా ఉందో తెలుస్తుందన్నారు. తొలి ప్రెస్ మీట్ లోనే జగన్ సర్కారు తీరును ఎండగట్టారు. " కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు రూ.6 వేలు ఇస్తున్నాం. రైతు భరోసా కింద ఇచ్చే డీబీటీల్లో కేంద్ర నిధులే ఉన్నాయి. రైతులకు రూ.12,500 ఇస్తామన్న జగన్ హామీ ఏమైంది? పదో తరగతి బాలుడిపై పెట్రోల్ పోసి చంపేశారు. అధికార పార్టీ ఎంపీ ఇంట్లో కిడ్నాపర్లు 2 రోజులున్నారు. ఇళ్ల నిర్మాణానికి 9 ఏళ్లలో రాష్ట్రానికి కేంద్రం రూ.20 వేల కోట్లు ఇచ్చింది. రాష్ట్రంలో ఇప్పటికే 65 శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తయి ఉండాలి. కానీ, 35 శాతం కూడా పూర్తి కాలేదనేది వాస్తవం. ఈ విషయంలో పేదలకు వైకాపా ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది? రాష్ట్రంలో రహదారుల దుస్థితేంటో ప్రజలను అడిగితే తెలుస్తుంది. ఏపీలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. ఉన్న పరిశ్రమలూ తరలిపోతున్నాయి. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా.అని పురందేశ్వరి అన్నారు



## సర్టిఫికెట్స్ మంజూరులో, రాష్ట్రంలోనే ఆరో స్థానంలో గవిని వారి పాలెం జిల్లాలో మొదటి స్థానం



చీరాల,జూలై 13, ప్రజాపాలన : సర్టిఫికెట్స్ మంజూరులో, జిల్లాలో మొదటి స్థానం, రాష్ట్రంలో ఆరో స్థానంలో చీరాల మండలం గవిని వారి పాలెం సచివాలయం-1 ఉండటం ప్రశంసనీయమని, వైయస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. చీరాల మండలం గవినివారిపాలెం-1, గ్రామసచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైసిపి ఇంచార్జి వెంకటేష్ పాల్గొ న్నారు. వెంకటేష్ మాట్లాడుతూ, ఈ సచివాలయం పరిధిలో 3330 మందికి సర్టిఫికెట్లు మంజూరు కావడం, సర్టిఫికెట్స్ మంజూరులో, జిల్లా లో మొదటి స్థానం, స్టేట్లో ఆరోస్థానంలో ఉండడం అభినందనీయమన్నారు. అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల పనితీరును ప్రశం సించారు. అలాగే సచివాలయం-1 లో సిమెంట్ రోడ్లు, మంచినీటి పైపులైన్లు, కమ్యూనిటీ టాయిలెట్స్, గ్రావెల్ రోడ్లు కోటి 25 లక్షల 50వేల రూపాయలతో అభివృద్ధి పనులు, ఇవన్నీ వైసిపి హయాంలో జరగటం, తన తండ్రి కరణం బలరామకృష్ణమూర్తి,ఎమ్మెల్యే గా గెలిచి, ఈ నాలు గు సంవత్సరాల కాలంలో గవినివారిపాలెంను, అభివృద్ధి పథంలో పరుగులు తీయించడం అదృష్టం అన్నారు.అలాగే ప్రజలకి సచివాలయాలు దగ్గరలోనే ఉన్నాయని, వాలంటీర్లు చక్కగా పనిచేస్తున్నారని, ఏ అవసరం అయినా సచివాలయానికి వెళ్లి, సత్వరమే పౌర సేవలు పొందవచ్చు న్నారు. అధికారులతో కలిసి, దరఖాస్తు దారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. తొలుత స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు వైసిపి ఇన్చార్జి వెంకటేష్ కు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సరోజినీ, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ నేతాజీ, తహసీల్దార్ ప్రభాకరరావు, అగ్రికల్చర్ ఆఫీసర్ సత్తార్, ఏపీఎం సుబ్బారావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి,బుర్ల సాంబశివరావు,నాదెండ్ల కోటేశ్వరరావు,గవిని సాంబయ్య,గవిని ప్రసాద్, గవిని మేకల వెంకటేశ్వర్లు, దబ్బుకూటి వెంకటసుబ్బయ్య, గవిని మేకల పోలయ్య, బిట్రా శీను,ధనుంజయ, చావలి వాసు,సచివాలయం కన్వీనర్లు, జె సి ఎస్ మండల కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత జాతి గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన పంచ్ ప్రభాకర్ రెడ్డి మీద అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ ..**



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :దళితులు ఎన్నో కష్టాలు పడి అహర్నిశలు శ్రమించి, తమ బిడ్డలకు చదువుల కోసం నిరంతరంగా శ్రమ చేస్తూ నమ్ముకున్న నాయకులకు అవసరమైతే ప్రాణమైన అర్పించి విశ్వాసంగా ఉంటున్న ఒక జాతి ఏదీ రా అంటే ఒక దళిత జాతి మాత్రమే అటువంటి దళిత జాతి గురించి హీనాతి హీనంగా , నీచాతి నీచంగా నేను ఏం మాట్లాడినా చెల్లుబాటు అవుతుంది నన్ను ఎవడు ఏమీ పీకలేరు అనే అహంకారంతో ఈరోజు దళితుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడినటువంటి ఒక ఎన్నారై పంచ్ ప్రభాకర్ రెడ్డి మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అతన్ని ఇండియాకి పిలిపించవలసిందిగా కోరుకుంటున్నాం. ఈరోజు అమెరికాలో కూర్చొని నేను ఏం మాట్లాడినా చెల్లుబాటవుతుందని ఒకే ఒక ఆలోచనతో తల పొగరెక్కి దళితులునీ ఏం మాట్లాడినా పట్టించుకోరేమో, బహుశా దళితులందరూ మన కాళ్ళ కింద చెప్పులు లాంటివాళ్ళు అనే ఆలోచన అహంకారంతో అతని చేసిన వ్యాఖ్యలు యావత్ దళిత జాతిని కించపరిచే విధంగా ఉన్నాయి . జై భీమ్ ఆర్మీ తరపున మేము ఒకటే పిలుపునిస్తున్నాం దళితుల్లారా ఇకనైనా ఏకమవ్వండి ఈ అగ్రకులస్తుల పార్టీలు వదిలి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేసి రాజ్యాధికారం దిశగా మనం పయనించి ఇటువంటి వాళ్ళ నోర్లు మూతపడే రోజు అతి దగ్గరలో ఉన్నవని పిలుపునిస్తున్నాను. దళితుడా మేలుకో దళితుడా మేలుకో అనే నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఆర్మీ పట్టణ అధ్యక్షులు కన్నులి రమేష్, జై భీమ్ ఆర్మీ నాయకులు కుంపటి చలపతి, సాదు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు....

## నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ రాజీనామా..!

మచిలీపట్నం జూలై 13 ప్రజాపాలన: నగర మేయర్ మోక వెంకటేశ్వరమ్మ గురువారం తన రాజీనామా లేఖను కమిషనర్ చంద్రయ్యకు అందజేశారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ సమావేశం నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు పలు తీర్మానాలను ఆమోదించారు. ముందుగానే గత ఎన్నికల్లో చేసుకున్న ఒప్పందం మేరకు నగరపాలక సంస్థ మేయర్ పదవి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించి ఆ రాజీనామా కమిషనర్ చంద్రయ్యకు అందించారు. నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ గడచిన రెండున్నర సంవత్సరాలుగా తనకు సహకరించిన తోటి కార్పొరేటర్లకు ,సిబ్బందికి, ప్రజలకు శుభాభినందనలు తెలియజేశారు. అలాగే తనకు ఈ గురు తర బాధ్యత అప్పగించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, తనను ప్రోత్సహించిన మాజీ మంత్రి ,బందరు శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య ( నాని) కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో బందరు శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య ( నాని) కార్పొరేటర్లు ,అధికారులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌ను, మళ్ళీ ముఖ్యమంత్రిని చేయటమే లక్ష్యంగా కృషి చేయాలి: వైసిపి చీరాల ఇన్చార్జి కరణం వెంకటేష్



చీరాల,జూలై 13, ప్రజాపాలన : సంక్షేమపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని, అత్యధిక మెజారిటీతో మళ్లీ ముఖ్యమంత్రి ని చేయడమే లక్ష్యంగా, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ నాయకు ల కు, కార్యకర్తలకు, వైసిపి అభి మానులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి,రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకం గా చేపట్టిన, జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా, చీరాల మండలం, గవినివారి పాలెం-2 గ్రామసచి వాలయం పరిధిలో జరిగిన జగ నన్న సురక్ష కార్య క్రమంలో వైసిపి ఇంచార్జి కరణం. వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ, ఈ సచి వాలయం పరిధిలో 2050 మందికి సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరిగిందని, అలాగే సచివాలయం-2 లో సిమెంట్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, కరెంటు స్తంభాలు, కమ్యూనిటీ టాయిలెట్స్, 70 లక్షల రూపాయలతో గవినివారిపాలెంలో అభివృద్ధి పనులు చేయడం, ఇవన్నీ తన తండ్రి, ఎమ్మెల్యే బలరామ కృష్ణ మూర్తి కే సాధ్యపడిందన్నారు. తన తండ్రి, ఎమ్మెల్యే బలరామ్ అభివృద్ధికి తోడ్పడుతూ, ఎక్క డ ఏ చిన్న సమస్య ఉన్నా, వెం టనే స్పందించి, అధికారులతో సమస్యలను పరిష్కారం చేయించడం అదృష్టమన్నారు. ఈ నాలుగు సంవ త్సరాల కాలంలో, ఎక్కడ ఏ సమస్య లేకుండా చేయడం, చీరాలను ప్రశాంతంగా, అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తూ, ముందుకు తీసుకు వెళ్లడం తన తండ్రి, ఎమ్మెల్యే బలరామ్ కే సాధ్యపడిందన్నారు. 2024ఎన్నికలలో వైఎస్ఆర్సిపిని క్షేత్ర స్థాయి నుండి మరింత బలోపేతం చేసి, ముఖ్యమంత్రి జగన్ ని, మళ్లీ సీఎం చేయడంకోసం మనమందరం కలిసి, సమిష్టిగా పనిచేయాలన్నారు.కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ నేతాజీ, తహసీల్దార్ ప్రభాకర రావు, అగ్రికల్చర్ ఆఫీసర్ సత్తార్, ఏపీఎం సుబ్బా రావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వ్యవసాయ సల హా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, గవిని సాంబయ్య, పర్వతనేనీ శ్రీను, గవిని ప్రసాద్, గవిని మేకల వెంకటేశ్వర్లు, దబ్బకూటి వెంకట సుబ్బయ్య, గవిని మేక ల పోలయ్య, బుర్ల సాంబశివ రావు, నాదెండ్ల కోటేశ్వరరావు, బిట్రా శ్రీను, ధనుంజయ, చావ లి వాసు, సచివాలయ కన్వీ నర్లు, జేసీఎస్ మండల కన్వీ నర్లు, గృహ సారధులు, వాలం టీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఆర్భాటం తప్ప అభివృద్ధి శూన్యం

గోకవరం జులై 12 ప్రజాపాలన: మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెక్టో పథకాలను అచ్చుతాపురం గ్రామంలో26 వ బూత్ లో బూత్ ఇంచార్జ్ పిట్టా అరుణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోలా ఏసుబాబు,టిడిపి నాయకులు మల్లికార్జున్ రావు,నల్లల నాగేశ్వరరావు,లంక పెద వెంకన్న, ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ పథకాలన్నీ అమలు కావాలంటే తెలుగుదేశం పార్టీ జ్యోతుల నెహ్రూ ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గాన్ని 1500 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు జ్యోతుల నెహ్రూ అని,ఈ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు దాటిన ఎక్కడ అభివృద్ధి లేదని అన్నారు. అచ్చుతాపురం గ్రామంలో టిడిపిప్రభుత్వంలో జ్యోతుల నెహ్రూ వేయించిన సిమెంటు రోడ్డులు చూపిస్తూ ఈ వైసీపీ ప్రభుత్వంలో గ్రామంలో ఎక్కడ సిమెంట్ రోడ్లు వేశారో చెప్పాలని గ్రామవైసీపీ నాయకులను ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ఆర్భాటం తప్ప అభివృద్ధి చేయడం చేతకాదని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం లో లిజ్యోతుల నెహ్రూ గెలవాలి- నియోజకవర్గం అభివృద్ధి చెందాలిలి అనే నినాదం ప్రజల్లో ఎక్కువగా వినిపిస్తుందని,నియోజవర్గ ప్రజలందరూ నెహ్రూ గెలుపు కోసం ఎదురుచూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో జ్యోతుల నెహ్రూ భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచి,మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం కోసం నీటిపారుదల శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని టిడిపి నాయకులుఅన్నారు. ఈ కార్యక్రమంలో యవ్వకుల సత్యనారాయణ,పెనుముచ్చ అచ్చయ్య,దువ్వాని సురేష్ కుమార్,తాళాబత్తుల దానియేలు, గుర్రాల నారాయణగోక రమేష్,లంక చిన వెంకన్న, తలారి అబ్బులు, కాజులూరి వెంకన్న, కొత్తపల్లి రామకృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షే ప్రజలకు శ్రీరామరక్ష




ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణంలోని సినిమా స్ట్రీట్ - 3 గ్రామ సచివాలయం పరిధిలోని 23 వ వార్డులో కొండమిట్ట వాటర్ ట్యాంకు దగ్గర జగనన్న సురక్ష కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ వైఎస్ఆర్సిపి నాయకుడు మురళి యాదవ్, జేసియస్ కన్వీనర్లు ముని చంద్ర, దయాకర్, శైలజారాణి, మున్సిపల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజలందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జున గౌడ్ తిరుకాల మాట్లాడుతూ అభివృద్ధికి చిరునామా జగన్మోహన్ రెడ్డి అని అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. ప్రతి ఊరు, పట్టణంలో బాగైన బడి, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ లాంటివి కనబడుతుంటే అభివృద్ధి లేదని ఎట్లా అంటారని ప్రతిపక్షాలను సూటిగా ప్రశ్నించారు...? అభివృద్ధి అంటే నిన్నటి కంటే ఈరోజు బాగుండటం అని ఆయన అన్నారు. అభివృద్ధిలో జగన్మోహన్ రెడ్డి ముందుకు దూసుకుపోతున్నారు. పారిశ్రామిక రంగంలో వృద్ధి, ఉద్యోగాలు, రోడ్లు, విద్యారంగం, వైద్య ఆరోగ్య రంగం, ఆరోగ్యశ్రీ, వ్యవసాయం, నవరత్నాలు, పేదలందరికీ ఇల్లు, సంక్షేమం సుపరిపాలన తో కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా అర్హులైన పేదలందరికీ నేరుగా డిబీటి పద్ధతి ద్వారా రూ . 2.10 లక్షల కోట్లు నాన్ డిబీటి ద్వారా రూ . లక్ష కోట్లు పంపిణీ చేశారు. మొత్తంగా డిబిటి నాన్ డిబీటి ద్వారా 3 లక్షల కోట్ల మేర లబ్ధి చేకూర్చింది ఆయన అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఒక్కరే..! ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డి.ఈ లలిత రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బాలచంద్ర యాదవ్, రవికాంత్, శ్రీనివాసులు సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, గృహసారథులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## 9 ఏళ్ల గౌరవ ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ పాలనపై గృహ సంపర్క అభియాన్ కార్యక్రమం

**వేడం. క్రిష్ణయ్య, తొట్టంబేడు మండలం బిజెపి అధ్యక్షుడు**

ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :9 ఏళ్ల సేవా, సుపరిపాలన మరియు సంక్షేమం పరమావిధిగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ గారి పాలనపై గృహ సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా తొట్టంబేడు మండల అధ్యక్షుడు వేడం. క్రిష్ణయ్య నేతృత్వంలో మండలంలోని గొట్టిపూడి, రాంభట్లపల్లి గ్రామాలలో పలువురిని కలిసి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సంక్షేమ పథకాలు పేదలకు ఇళ్ళు, ఆహార ధాన్యాలు, అంగన్వాడీ కేంద్రాలకు నిధులు, మహిళల కోసం ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం,ఉచిత గ్యాస్ కనెక్షన్లు, స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం, రైతు భరోసా, గ్రామీణ ఉపాధి పథకం, జాతీయ రహదారులు, గ్రామీణ



రహదారులు, ముద్ర యోజన ద్వారా యువతకు రుణాలు, కార్మికుల కోసం నిధులు, గ్రామీణ ప్రాంతాలకు త్రాగునీరు ఇలా అనేక అభివృద్ధి పనులను, రాష్ట్రానికి మంజూరు చేసిన విశ్వవిద్యాలయాలను, అదేవిధంగా వైద్య కళాశాలలు మొదలగు వాటి గురించి ప్రజలకు వివరించడం జరిగింది. దీనితోపాటు ఒకే దేశం ఒకే చట్టం తీసుకురావాలని తద్వారా శ్రీ నరేంద్ర మోడీ గారికి మద్దతు తెలుపుతూ 9090902024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి కొండేటి గోపాల్, ప్రధాన కార్యదర్శి ముని రాజా, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు పై ప్రై"వేటు"

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాల యాజమాన్యాలు చేసే ప్రయత్నాలు, వారి వ్యాపార ధోరణికి అద్దం పడుతుంది. బాపట్ల జిల్లా వ్యాప్తంగా, ఇంచుమించు అన్ని ప్రైవేటు పాఠశాలల్లో పరిస్థితి ఇలానే ఉంది. రాజకీయ అండ దండల తో కొందరు, అధికారులతో కుమ్మక్కై మరికొందరు, విద్య ను వ్యాపారం చేసుకుని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతు న్నారు.

**ప్రైవేట్ పాఠశాల యాజమా న్య నిర్లక్ష్యానికి ముగ్గురు చిన్నా రుల మృతి**

గతేడాది బాపట్ల జిల్లా పరిధి లోని, వేటపాలెం మండల పరిధిలో, చీరాల - ఒంగోలు ప్రధాన రహదారిలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు విహారయాత్ర కు వెళ్లి, వాగులో గల్లంతై మృతి చెందిన విష యం అందరికీ తెలిసిందే. అంత దారుణమైన విషాద సంఘటన జరిగినా కూడా, విద్యాశాఖ అధికారులు, ప్రవేట్ పాఠశాల నిర్వాహకులు, తమ తీరు మార్చుకోక పోవటం కడు శోచనీయం. అటువంటి నిబంధనలు పాటించని, ప్రైవే టు పాఠశాలలపై ఎటువంటి చర్యలు చేపట్టారో, నేటికీ స్పష్టత లేదు.

**ప్రైవేట్ స్కూల్స్ ప్రాంతంలో ట్రాఫిక్ కు తప్పని అంతరాయం**

స్కూలు వాహనాలు, స్కూల్ పిల్లల పేరెంట్స్ వాహనాలతో, స్కూల్స్ రోడ్లు రద్దీగా ఉండటం, వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం, తప్పనిసరిగా అవుతూ ఉండటంతో, ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. ప్రముఖ ప్రైవేట్ విద్యా సంస్థల వారు, తాము ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ సెక్యూరిటీ తో, స్కూల్ విడిచే సమయంలో ప్రజల వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించడం, ఇదేమని ప్రశ్నిస్తే, దౌర్జన్యంగా వ్యవహరిం చటం సర్వసాధారణంగా మారింది.

**వసతులు, నిబంధనలకు నీళ్లు**

స్కూల్ వాహనాల పార్కింగ్ కు స్థలం కూడా లేకపోవడం, మొక్కుబడి ఆటస్థలం, ఇరుకు అయిన గదులు, రేకుల షెడ్లు, కనీసం పూర్తిస్థాయిలో గాలి వెలుతురు లేని గదులు, ఒకటి అరా మినహా, ఏ ఒక్క నిబంధన సక్రమంగా పాటించే ప్రవేటు పాఠశాలలు కరువే. నిబంధనల పాటించే ప్రైవేటు పాఠశాలలు అతి తక్కువే ఉంటాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

**అనుమతులు ఎలా ఇస్తు న్నారో...!?**

కనీస తనిఖీలు వాస్తవ పరిస్థి తులను పరిశీలించకుండానే, అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ, ఆరోగ్య, విద్యా శాఖల వారు, ఎలా అనుమతులు ఇస్తున్నారో వారికే తెలియా లి.నిబంధనలు పాటించడమే కాదు, కనీస వసతులు లేక పోవడం దారుణం.అయినా ఆమ్యామ్యా లు అందితే చాలు అన్నీ ఉన్నట్లే అన్నట్లుగా, అధి కారుల తీరు ఉందన్న విమర్శ లు వెల్లువెత్తుతున్నాయి.

ఆరోపణలు వచ్చినా స్పందించరే..!?

-అధికారులు, ప్రైవేట్ యాజమాన్యాల తీరని అనుబంధం

- బాపట్ల జిల్లా పరిధిలోని, చీరాల - ఒంగోలు ప్రధాన రహదారిలోని, ఓ ప్రవేటు పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనంగా, ముగ్గురు చిన్నారులు ప్రాణం కోల్పోతే, వారి టైమ్ అంతవ రకే ఉంది, పోయారు అయితే ఏంటి?, డబ్బులు ఇస్తారు తీసుకోండి అంటూ, సర్దుబాటు చేసే అదే ప్రాంతం లోని మరో ప్రైవేట్ పాఠశాల ప్రతినిధి, తమని ఎవరు ఏమి చేయ లేరన్న ధోరణిలో చులకనగా మాట్లాడటం, విద్యాశాఖ అధికారులకు, ప్రైవేటు పాఠ శాలల యాజమాన్యాలకు మధ్య ఉన్న, ఆ తీరని అను బంధాన్ని అర్థం చేసుకోవచ్చు.

**అర్హులైన ఉపాధ్యాయులు కూడా అంతంత మాత్రమే**

- ప్రవేట్ పాఠశాలల్లోనైనా ఉపాధ్యాయులుగా పని చేయాలంటే బి.యిడి, టి.టి.సి, లాంగ్వేజ్ పండిట్ ట్రైనింగ్ లు చేసి,టెట్ అర్హత సాధించిన వారు మాత్రమే అర్హులు. అలా నిజమైన అర్హత కలిగిన ఉపా ధ్యాయులు, ప్రైవేటు పాఠశాల లన్నింటిలో పూర్తి స్థాయిలో లేకపోవడం గమనార్హం. క్వాలిఫైడ్ టీచర్స్ కు జీతాలు ఇవ్వలేక, పదో, ఇంటర్మీడియ ట్, డిగ్రీ చదివిన వారితోనే పాఠాలు చెప్పిస్తూ, తామేదో టెక్నో, హైటెక్ లెవెల్ స్కూల్స్ నడిపిస్తున్నట్లుగా, బిల్డప్ ఇస్తూ కార్పొరేట్ స్థాయి స్కూల్స్ లాగా ఫీజులు సైతం వసూలు చేస్తున్నారు.

**మామూలు ఇస్తే మర్యాద లేకపోతే విచారణ**

- విద్యాశాఖ అధికారులకు, ఏమీ వినిపించదు. ఏమీ కనిపించదు.మామూలు ఇస్తే మర్యాద లేకపోతే విచారణ. పద్ధతిగా వారంతట వారు వస్తే ఒక రేటు, అధికారికి సంతృప్తి కలగకపోతే మరో రేటు. వెరసి అధికారులు సేఫ్.., ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సేఫ్..., నష్టపోయేదల్లా చిన్నా రుల భవిష్యత్తు మాత్రమే. ఏఏ ప్రవేటు పాఠశాలల్లో, ఎటువం టి ఇబ్బందులు ఉన్నాయి, వస తులు సక్రమంగా ఉన్నాయా?, లేదా? అన్ని అనుమతులు ఉన్నాయా? లేదా? తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఆయా పాఠశాలల వివ రాలతో సహా, అధికారికంగా అధికారులు వెల్లడిస్తారో..!?, లేదో, వేచి చూడాల్సిందే.!?

## సిపాయి భరోసా




ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : గురువారం నాడు ఇసుకతాగేలి గ్రామం హరిజనవాడ ఏర్పేడు మండలం నందు కుక్క రమణయ్య కర్మ క్రియలకు డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం గారు హాజరై అతని కొడుకు కుక్క జగదీష్ కి సిపాయి భరోసా కింద 40 నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ బాబు ఏర్పేడు మండలం వైయస్సార్సీపి నాయకులు గాది దశరథ రామిరెడ్డి,కందాటి ప్రభాకర్ రెడ్డి, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాధికురాలు, జనాకర్షణ నేత, క్రమశిక్షణ కలిగిన నాయకురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

**బిజెపి నరసరావుపేట అసెంబ్లీ కన్వీనర్ రంగశెట్టి రామకృష్ణ**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 13 (ప్రజా పాలన ప్రతినిధి.)విద్యాధికురాలు,జనాకర్షణ నేత,క్రమశిక్షణ కలిగిన నాయకురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి అని బిజెపి నరసరావుపేట అసెంబ్లీ కన్వీనర్ రంగశెట్టి రామకృష్ణ అన్నారు. భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షురాలిగా శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి ఎన్నికయిన తరువాత మొట్టమొదటి సారిగా పదవీ బాధ్యతలు స్వీకరించటం కోసం గురువారం విజయవాడలోని బిజెపి రాష్ట్రకార్యాలయానికి విచేస్తున్న సందర్భంగా వారికి స్వాగతం పలికేందుకు నరసరావుపేట అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నాయకులు,కార్యకర్తలు తరలివెళ్లటం జరిగింది.ఈ సందర్భంగా నరసరావుపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ విద్యాధికురాలు,జనాకర్షణ నేత,క్రమశిక్షణ కలిగిన నాయకురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి నాయకత్వంలో బిజెపి పేద,బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా మారుతుందని,ఆమె నాయకత్వంలో రాబోయే 2024 రాష్ట్ర శాసనసభ ఎన్నికల లో భారతీయ జనతాపార్టీ తిరుగులేని మెజార్టీతో విజయం సాధించి మన రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రజలందరూ కంకణబద్ధులై బిజెపి పార్టీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ స్వాగత ర్యాలీలో సీనియర్ నాయకులు వల్లెపు కృపారావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఇత్తడి కిరణ్, బీజేపీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కామినేని హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు వీరమళ్ల వెంకటేశ్వరరావు, రొంపిచెర్ల మండల అధ్యక్షుడు కాటా అంజనారెడ్డి,రూరల్ అధ్యక్షుడు చంద్రపాటి చెంచు సత్యనారాయణ, పట్టణ కోశాధికారి కోట వెంకట కేశవ సత్యనారాయణ, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పగూడిసే సురేష్,యువమోర్చా నందు,శ్యామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## గతంలో పథకాలు కావాలంటే బ్రోకర్లు మధ్యవర్తులు దళారులు

**నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.**

పల్నాడు జిల్లా. నరస రావుపేట .జూలై 13 (ప్రజాపాలన ప్రతినిధి):



గతంలో పథకాలు కావాలం టే, సర్టిఫికెట్లు కావాలంటే, బ్రోకర్లు... మధ్యవర్తులు... దళారులు... జన్మభూమి కమిటీల...దగ్గరకు వెళ్లి నుంచునే పరిస్థితి.. కానీ నేడు వాలంటీర్లే మీ ఇళ్లకు వచ్చి ప్రభుత్వ సేవలు అందిస్తున్నారు. రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో ఘనంగా "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని ప్రారంభించిన.నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . నరసరావుపేట నియోజకవర్గం లో రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో సంక్షేమ పథకాలు ద్వారా 14.48 కోట్ల రూపాయలతో లబ్దిదారులకు అందజేశాం, గ్రామ అభివృద్ధి కొరకు 6.17 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్ట్ లు, నాడుబినేడు, గడప గడప, జలజీవన్ మిషన్, నూతనగా సచివాలయం నిర్మాణం, రైతు భరోసా కేంద్రం, ఇలా ఈ గ్రామం మొత్తం 20.65 కోట్ల రూపాయలతో గ్రామంలో పలు అభివృద్ధి శ్రీకారం చేసాం అని డా.గోపిరెడ్డి తెలిపారు. గురువారం రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెం గ్రామ పరిధిలో గల సచివాలయం నందు ప్రభుత్వ అధికారులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలసి "జగనన్న సురక్ష" క్యాంపుని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న వివిధ అర్జీలను తక్షణమే పరిశీలించి అర్హత కలిగిన ధ్రువీకరణ పత్రాలను గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీ, జడ్పిటిసి, మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్-చైర్మన్, ఎంపిటిసిలు, సర్పంచులు, గ్రామ పెద్దలు మరియు వివిధ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పెద్ద ఎత్తున వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తెలుగుదేశంపార్టీదే: టిడిపి చీరాల ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య

వేటపాలెం, జూలై 13, ప్రజాపాలన : భవిష్యత్తు తెలుగుదేశంపార్టీ దేనని, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా,



ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు, వేటపాలెం మండలం విస్తృత స్థాయి సమావేశం, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం.యం.కొండయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కొండయ్య మాట్లాడుతూ, నియోజకవర్గం నందు అన్ని కమిటీలను పూర్తి చేసుకోవాలని, పార్టీ పటిష్టతకు మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులతో మమేకమై ముందుకు సాగాల న్నారు. భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ దేనని స్పష్టం చేశారు. సమావేశంలో నాశిక వీరభద్రయ్య, షేక్ సుభాని, బొగ్గుల పార్థసారథి, తేలప్రోలు నాగేశ్వరరావు, పేరిశెట్ల బాలచంద్ర, నిమ్మల పిచ్చయ్య, గొర్ల రాముడు, విష్ణుమొలకల మధుబాబు, బచ్చుల సోమయ్య, కీర్తి వెంకటేశ్వర్లు గుత్తి శివయ్య, చింతా రామకృష్ణారావు, గుత్తి ప్రసాద్, వెంగళ భరత్, ఒలుకుల అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# పదవికి వన్నె తెస్తూ, పార్టీ ప్రతిష్టను పెంపొందించే విధంగా కృషి చేయాలి: మంత్రి జోగి రమేష్



పెడన జూలై 13 . ప్రజాపాలన అభివృద్ధి , సంక్షేమ ఫలాలు పెడన పట్టణవాసులందరికీ గతంలో ఏ విధంగా అందించబడ్డాయో అదే మాదిరిగా ఆ రెండింటిని కొనసాగిస్తూ, చైర్ పర్సన్ పదవికి వన్నె తెస్తూ, పార్టీ ప్రతిష్టను పెంపొందించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సూచించారు. గురువారం ఉదయం పెడన పట్టణంలో మున్సిపల్ నూతన చైర్ పర్సన్ గా కటకం నాగ కుమారి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. పెడన మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక కార్యక్రమానికి ప్రిసైడింగ్ అధికారిగా మచిలీపట్నం ఆర్డిఓ ఐ. కిషోర్ వ్యవహరించారు. తొలుత పెడన పురపాలక సంఘం మాజీ చైర్‌పర్సన్ బళ్లా జ్యోత్స్నరాణి 7 వ వార్డు కౌన్సిలర్ కటకం నాగ కుమారిని నూతన చైర్ పర్సన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా, 19 వ వార్డు కౌన్సిలర్ సిరివెళ్ల జయేష్ బలపరిచారు. పోటీ అభ్యర్థి ఏ ఒక్కరు లేకపోవడంతో నూతన చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఎన్నికల అధికారి ఐ. కిషోర్ అధికారికంగా ప్రకటించారు.అనంతరం మంత్రి జోగి రమేష్ పెడన మున్సిపల్ నూతన చైర్‌పర్సన్ పదవికి ఎన్నికైన కటకం నాగ కుమారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చైర్ పర్సన్ పదవిని అలంకరించడం ఒక మంచి పరిణామం అని, పుర ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం ఎంతో అదృష్టమని, గురుతర బాధ్యతతో కూడిన పదవి ఇదేనని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పెడన పట్టణంలో అభివృద్ధి ప్రతి ఇంటి తలుపు తట్టిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన అద్భుత పాలనతో ప్రజల మనసులను గెలుచుకున్నారన్నారు. ఈనెల 21వ తేదీన నేతన్న నేస్తం మగ్గం డబ్బులు ప్రజలకు ఇవ్వనున్నారని పేర్కొన్నారు. పెడన పట్టణంలో 2,700 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాక గృహాలను సైతం నిర్మించి ఇవ్వడం పెడన పట్టణ చరిత్రలో గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. పక్కా రోడ్ల నిర్మించడం, విద్యుత్ సౌకర్యం కలిగించడం, సురక్షిత తాగునీరు ప్రజలకు అందించడం వంటి ఎన్నో మంచి కార్యక్రమాలు పెడన మున్సిపాలిటీ పరిధిలో జరిగిందన్నారు. 23 కౌన్సిలర్ల గాను 21 మంది కౌన్సిలర్లు వైయస్సార్సీపి పార్టీ తరుపున ఎన్నికయ్యారున్నారు. మున్ముందు సైతం కౌన్సిలర్లు మంచి పనులతో తమ వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోవడమే కాక పార్టీని మరింత బలోపేతం చేయాలని మంత్రి జోగి రమేష్ ఆకాంక్షించారు. కార్యక్రమ ముగింపులో నూతన చైర్ పర్సన్ గా ఎన్నుకోబడింది కటకం నాగ కుమారి మాట్లాడుతూ, తనను చైర్ పర్సన్ పదవికి ఎంపిక చేయడం పట్ల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. జనరంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నిత్యం అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం తపించే గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ నేతృత్వంలో తాను పని చేయడం ఒక అదృష్టంగా భావిస్తానన్నారు. పెడన పట్టణవాసులకి తన స్థాయిని మించి ప్రజా సేవ చేసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పెడన మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి, అమ్మవార్ల దర్శనార్థమై భారత ప్రభుత్వం అదనపు కార్యదర్శి, రాజన్ చోప్రా జీ కీ స్వాగతం పలికిన దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజురుతారక శ్రీనివాసులు



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమైభారత ప్రభుత్వం అదనపు కార్యదర్శి (సాంస్కృతిక) శ్రీమతి కి. రాజన్ చోప్రా జీ ఐఏఎస్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేసిన్నారు.వారికి శ్రీకాళహస్తి ఆర్డిఓ రామారావు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం అధికారులు స్వాగతం పలికి అనంతరం శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ వాయిలిగేశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం అనంతరం శ్రీ దక్షిణ మూర్తి సన్నిధి వద్ద శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వారిని శేషవస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలను అందచేశారులి అనంతరం దేవాలయంలో వర్షం కారణంగా గుడి మొత్తం లీకేజీ అదనపు కార్యదర్శి (సాంస్కృతిక) శ్రీమతి కి. రాజన్ చోప్రాజీ గారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వినతి పత్రం అందించారు. స్పందించి వీలైతే త్వరలో సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి దక్షిణ భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన దేవాలయము ప్రతిరోజూ నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తున్నారు. భారీ వర్షం కారణంగా గుడి మొత్తం లీకేజీ అవుతుందని, లీకేజీల నివారణకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. పురావస్తు శాఖ అధికారులు ఆలయ పైకప్పును పరిశీలించి రూ.3.5కోట్ల భారీ వ్యయంతో రూ.3.5కోట్ల వ్యయంతో ఆలయానికి అధిక భారం పడుతుందని ఆలయాన్ని రక్షించడానికి మరియు భక్తులకు మరియు యాత్రికులకు సహాయం చేసే ఉద్దేశ్యంతో ఆలయ పైకప్పుకు మరమ్మతులు చేసేలా కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏర్పాటు చేయవలసిందిగాలి లికోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ రామారావు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి, ఆలయ అధికారులు టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, దాము,వేద పండితులు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దంతం వెంకట సుబ్బారావు సామాజిక సేవా గుణం ప్రశంసనీయం: డీఎస్పీ ప్రసాదరావు




వేటపాలెం, జూలై 13, ప్రజాపాలన : రామన్నపేట పంచా యితీ ఉపసర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు సామాజిక సేవాగుణం ప్రశంసనీయమని, చీరాల డిఎస్పీ ఎస్.ప్రసాదరా వు సుబ్బారావుని అభినందిం చారు.వేటపాలెం మండలం రావూరిపేట గ్రామానికి చెందిన, రామన్నపేట పంచాయతీ ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు స్వంత ఖర్చులతో, పోలీసులకు నేర పరిశోధనలో ఉపయోగపడే, సుమారు 50వేల విలువైన 5 సి.సి కెమెరాలను, వేటపాలెం యస్ఐ.జి.సురేష్ కి, డీఎస్పీ ప్రసాదరావు,రూరల్ సీఐ మల్లికార్జున సమక్షంలో అందజేశారు. ఈ సి.సి కెమెరాలను రామన్నపేట-1 మహిళా పోలీసు బండారు అంబిక ప్రోత్సాహంతో, దంతం వెంకట సుబ్బారావు బహూ కరించడం అభినందనీయమని, ప్రోత్సహించిన మహిళా పోలీస్ అంబికను కూడా డీఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎస్. ప్రసాదరావుతో పాటు, చీరాల రూరల్ సిఐ మల్లిఖార్జున, ఎస్.ఐ.సురేష్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యం డి పుత్తూరు గ్రామంలో రెవిన్యూ సదస్సు



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి:గ్రామంలో రెవిన్యూ సమస్యల పరిష్కారం కొరకు గ్రామస్తులు సర్పంచ్‌ను అభ్యర్థించగా మండల ఇంచార్జి కిషోర్ కుమార్ రెడ్డి సాయంతో శాసనసభ్యులు మధన్నకు సమస్యను వివరించి పరిష్కారం చూపమని కోరారు. సర్పంచ్ కోరిక మేరకు గౌరవ శాసనసభ్యులు బియ్యపు మధుసూధన రెడ్డి ఆదేశాలతో గురువారం ఉదయం గ్రామ సచివాలయం నందు రెవెన్యూ సదస్సు నిర్వహించబడినది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఏర్పేడు మండలం తహసీల్దారు శివప్రసాద్ ఆర్ఐ సంతోష్ లతో కలిసి హాజరయ్యారు.గ్రామంలోని దాదాపు నలభై భూ సమస్యలను తక్షణమే పరిష్కరించారు.గ్రామంలోని హరిజనవాడ నందు 2005 వ సంవత్సరంలో ఇచ్చిన ఇంటిస్థలాల పట్టాల విషయమై హరిజనవాడ ప్రజలు తహసీల్దారు వారికి వినతి పత్రం సమర్పించారు.స్పందించిన తహసీల్దారు త్వరితగతిన ఇంటి పట్టాల విషయమై తగు న్యాయం చేకూరుస్తానని తెలియపరిచారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎంతో దూరంలో ఉన్న మండలం వద్దకెళ్లి భూ సమస్యల పరిష్కారం కొరకు వేచిచూసే ఇబ్బందులు లేకుండా గ్రామంలోనే పరిష్కార మార్గం చూపినందుకు యంఎల్ఏ మధన్నకు మండల ఇంచార్జి గున్నేరి కిషోర్ కుమార్ రెడ్డికి ఋణపడి ఉంటామని తెలుపుతూ సర్పంచ్ మోహన ప్రియను అభినందించారు.అనంతరం భూసమస్యలు పరిష్కరించిన తహసీల్దారు శివప్రసాద్ ఆర్ఐ సంతోష్ లను కతజ్ఞతాభావంతో దుశ్శాలవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లోకముని విఆర్ఓ రవితేజ చెల్లూరు విఆర్ఓ బ్రహ్మయ్య సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


సంపాదకీయం

శుక్రవారం 14, జులై 2023

# ఆదివాసీ నిర్వాసితులకు నష్టపరిహారంలో తాత్సారం!

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనుల పైనే ప్రస్తుతం ప్రభుత్వ, ప్రధాన విపక్షాలు మాట్లాడుతున్నాయి. చర్చ అంతా సత్వర నిర్మాణం పైనే జరుగుతోంది. కానీ నిర్మాణం వల్ల నష్టపోతున్న ఆదివాసీ నిర్వాసితుల హక్కుల గురించి ఆదివాసీలు ప్రశ్నిస్తున్నారు. వారు కోల్పోతున్న అటవీ హక్కులకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తున్నది. జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంత ఆదివాసీ అటవీ హక్కుల అమలు విషయంలో కేంద్రం నోడల్ వ్యవస్థగా వ్యవహరిస్తున్న గిరిజన మంత్రిత్వ శాఖ కూడా స్పందించడం లేదు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల షెడ్యూల్డ్ ప్రాంత ఏడు మండలాల్లో సుమారు 222 రెవెన్యూ గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. సుమారు 55,799 కుటుంబాలకు సంబంధించిన 1.88 లక్షల ప్రజలు విస్థాపనకు గురవుతున్నారు. అడవులపై ఆధారపడి జీవిస్తున్న కొన్ని వేల ఆదివాసీ కుటుంబాల అటవీ ఆధార జీవనం, జీవనోపాధి ఛిద్రమవుతున్నది. ఆదివాసీ, ఇతర సంప్రదాయ అటవీ నివాసితుల హక్కుల గుర్తింపులో జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడానికి అటవీ హక్కుల గుర్తింపు చట్టం%--%2006 కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. భూ సేకరణ వల్ల 'నష్టపోతున్న' లేదా భూ 'యజమాని' నిర్వచనంలో అటవీ హక్కు చట్టం కింద గుర్తించిన అటవీ భూమి హక్కుదార్లను కూడా భూసేకరణ, పునరావాస, పునస్థాపిత చట్టం%--%2013 కింద చేర్చింది. అందువల్ల ఇతర భూములు కోల్పోతున్న వారితో సమంగా పోడు భూమి పట్టాదార్లకు భూ సేకరణ చట్టం కింద ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంత 123 ఆవాసాల్లో సుమారు 2372 ఆదివాసీ కుటుంబాలకు 6407 ఎకరాల పోడు భూములపై అటవీ హక్కు చట్టం కింద పట్టాలు మంజూరయ్యాయి. వాస్తవానికి భూసేకరణ చట్టం షెడ్యూల్%--%2 కింద ఆదివాసీలు కోల్పోతున్న భూములకు సమంగా లేదా రెండున్నర ఎకరాలు ఏది తక్కువ అయితే వాటిని భూ పరిహారంగా ఇవ్వాల్సి ఉంది. అయితే భూ సేకరణ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం అటవీ భూ హక్కుల పరిహారం ఇప్పటివరకూ చెల్లించలేదు. వ్యక్తిగత పోడు భూమి పట్టాలకే కాకుండా, అటవీ వనరులపై మంజూరయిన సాముదాయక (కమ్యూనిటీ) అటవీ హక్కుల పట్టా భూములకు సైతం వెలగట్టి సంబంధిత అనుభవదార్లకు సెక్షన్ 42(3) భూసేకరణ చట్టం 2013 కింద నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. పార్లమెంటుకు సమర్పించిన ప్రభుత్వ నివేదికల ప్రకారం ఆంధ్ర రాష్ట్రంలో ప్రాజెక్టు ముంపు ప్రాంతంలో సుమారు 70,724 ఎకరాలపై 167 కమ్యూనిటీ అటవీ హక్కుల పట్టాలు మంజూరయ్యాయి. ఆదివాసీ అటవీ హక్కుల భూ సేకరణ గురించి చట్టాలు స్పష్టంగా పేర్కొన్నప్పటికీ హక్కులు కోల్పోతున్న ఆదివాసీ అటవీ భూముల మార్కెట్ విలువల అంచనా, భూ సేకరణ–నష్టపరిహార చెల్లింపులు జరపకపోవడం గర్హనీయం. అటవీ భూ సేకరణ పరిహారం గురించి లేవనెత్తిన ఫిర్యాది విచారణలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శిని నష్టపరిహారం చెల్లింపు విషయంలో సంబంధిత అధికార్లకు తగు ఆదేశాలు ఇవ్వవలసిందిగా 2022లో లోకాయుక్త ఆదేశించింది. పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాలలో అటవీ హక్కుల చట్టం అమలు, కోల్పోతున్న అటవీ భూ హక్కులకు నష్టపరిహారం చెల్లించాలని జాతీయ ఎస్టీ కమిషన్ 2021లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ముంపు ప్రాంతాల్లో అటవీ హక్కుల నిర్ధారణ సంపూర్ణంగా పూర్తయ్యేంత వరకూ ఆదివాసీలను అటవీ భూముల నుంచి తొలగించరాదని కూడా జాతీయ కమిషన్ ఆదేశించింది. ఇదిలా ఉండగా ప్రాజెక్టుల కింద కోల్పోతున్న వ్యక్తిగత అటవీ భూమి హక్కుల పరిహారం విషయంలో ఒడిషా ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్‌లో భూ సేకరణ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. అటవీ భూమి సరిహద్దులలో ఉన్న ఇతర భూముల మార్కెట్ విలువ ఆధారంగా ప్రాజెక్టు భూసేకరణ ప్రాంత అటవీ భూముల కనీస ధర నిర్ణయించేందుకు వీలుగా మార్గనిర్దేశనం చేసింది. కాగా ఎటువంటి నిర్దిష్ట నియమాలు లేకుండానే తెలంగాణలో సీతారామ ప్రాజెక్టు కింద సుమారు 157 ఎకరాలలో అటవీ హక్కులు కోల్పోతున్న అటవీ భూ హక్కుదార్లతో ఒప్పందం కుదుర్చుకొని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది. భూ సేకరణ చట్టం కింద జరగాల్సిన ప్రక్రియను నష్ట పరిహార ప్యాకేజ్ వ్యవహారంగా మార్చేసింది. కోల్పోతున్న వ్యక్తిగత లేదా సాముదాయ అటవీ భూమి హక్కుల నష్ట పరిహారం విషయంలో కేంద్ర స్థాయిలో ఎటువంటి మార్గదర్శకాలు లేవు. అటవీ హక్కుల చట్టం కింద గుర్తింపబడిన అటవీ హక్కుల భూ సేకరణ, మార్కెట్ విలువ నిర్ణయం, నష్టపరిహారం చెల్లింపు విషయంలో మార్గదర్శకాలు జారీ అనేది కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ పరిధిలోకి రాదని, అది కేంద్ర భూ వనరుల శాఖ బాధ్యత అని మహారాష్ట్ర ప్రభుత్వానికి 2018లో గిరిజన మంత్రిత్వ శాఖ ఒక లేఖకు జవాబు ఇచ్చింది. అయితే కేంద్ర ప్రభుత్వ శాఖల నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి నిర్దిష్ట నియమాలు ఇప్పటివరకు విడుదల కాలేదు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నియమాల గురించి ఎదురు చూడకుండా, అటవీ భూమి మళ్లింపుకు ప్రభుత్వం నిర్ణయించిన అటవీ భూమి ధర ఆధారంగా, అటవీ భూముల నుంచి ఆదివాసీలు పొందుతున్న సర్వీసుల అంచనా ఆధారంగా సాముదాయక అటవీ హక్కుదార్లకు పరిహారం చెల్లించవచ్చు. అయితే ప్రాజెక్టు కింద కోల్పోతున్న అటవీ భూముల వినియోగం, ఆదివాసీ సంస్కృతితో ముడిపడి ఉన్న కొన్ని విషయాలలో ప్రభుత్వాలు వెల నిర్ణయించలేవు. అటువంటి విషయాలలో ఆయా సంబంధిత గ్రామసభతో చర్చించి, సమ్మతితో భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించవచ్చు. వాస్తవానికి పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా నిర్ణయించిన కారణంగా ఆదివాసీలు కోల్పోతున్న అటవీ హక్కుల పరిహారం, వారి అటవీ హక్కుల గుర్తింపు విషయంలో కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ బాధ్యత తీసుకోవాల్సి ఉంది. ఆదివాసీల పునరావాసం, నష్టపరిహారం కేంద్ర ప్రభుత్వమే చెల్లించాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టు వల్ల విస్థాపనకు గురవుతున్న ఆదివాసీల అటవీ జీవనాధారం కోల్పోవలసి వస్తుంది. అందువల్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదివాసీలు కోల్పోతున్న అటవీ భూ హక్కులకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో జాప్యం చేయడం సరైంది కాదు.

# ఉమ్మడి పౌర స్మృతి-బిజెపి ద్వంద్వ వైఖరి




ఒక దేశానికి ఒక చట్టం అంటూ ఏకరూపత (యూనిఫార్మిటీ) వుండాల్సిన అవసరం గురించి ప్రధాని, బిజెపి నేతలు అనర్గళంగా ఉపన్యాసాలు ఇస్తున్నారు. మరోపక్క నాగాలాండ్‌లో మహిళల హక్కులపై బిజెపి కపట ప్రేమ ఒలకబోస్తున్నది.

నాగాలాండ్ ఉదాహరణ

నాగాలాండ్‌లో 2012 నుండి స్థానిక సంస్థల ఎన్నికలు లేవు, మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు ఇవ్వడానికి నాగా గ్రూపుల్లో అనేక గ్రూపులు వ్యతిరేకించడమే ఇందుకు కారణం. మహిళలకు రిజర్వేషన్లు అనేది నాగా సాంప్రదాయ చట్టాలకు వ్యతిరేకమని వారు భావిస్తున్నారు. కానీ, నాగా మహిళా సమాఖ్య నాయకత్వంలో నాగా మహిళలు మూడో వంతు రిజర్వేషన్‌ను బలంగా కోరుతున్నారు. ఇందుకు దేశవ్యాప్తంగా మహిళా సంఘాల మద్దతు కూడా వుంది. ఇదంతా పురుషాధిపత్య భావన తప్ప నాగా సాంప్రదాయ చట్టాల్లో ఇటువంటి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఏమీ లేదని వారు పేర్కొంటున్నారు. దీనిపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అఫిడవిట్‌ను సమర్పించడం లేదంటూ గత కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రభుత్వానికి చీవాట్లు పెట్టింది. ఇది మహిళల హక్కులకు సంబంధించిన అంశమన్నది స్పష్టం. 'ముస్లిం కూతుళ్ళ' గురించి ఎంతగానో ఆందోళన చెందే ప్రధాని 'నాగా కూతుళ్ళ'పై పూర్తిగా మౌనం వహించారు. దీనివల్లే వారికి రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ హక్కు నిరాకరించబడుతోంది. కేంద్ర ప్రభుత్వం ఎందుకు దీనిపై మౌనంగా వుంది? ఈ ఏడాది ఏప్రిల్‌లో, ఎన్నికలు ముగిసిన వెంటనే, బిజెపి భాగస్వామిగా గల కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం, స్థానిక సంస్థల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ హక్కును నిరాకరిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టింది బిజెపి నేతే. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు తెమ్‌జెన్ ఇమ్నా తమ ప్రభుత్వ చర్యను సమర్థించారు. గిరిజన సంస్థలతో చర్చించేందుకు మరింత సమయం అవసరమని అన్నారు. బిజెపికి అనుకూలంగా వుంటే, ద్వంద్వ వ్యవస్థ మంచిది, కానీ ఒక ప్రత్యేక కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకోవాలని భావిస్తే మాత్రం వారు ఒక చట్టం గురించి మాట్లాడతారు! ఈ నాగాలాండ్ ఉదాహరణ ఏం రుజువు చేస్తోంది? మహిళల హక్కుల కోసం ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలన్న బిజెపి సిద్ధాంతంలోని బూటకాన్ని బయటపెడుతోంది. నాగాలాండ్‌లో, మహిళలపై పురుషుల హక్కుల ఏకరూపతనే బిజెపి ఆమోదించింది. 'నాగా కూతుళ్లు' డిమాండ్ చేస్తున్నప్పటికీ మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ ఇవ్వడానికి నిరాకరించింది. రెండవది, నాగాలాండ్‌లో, సాంప్రదాయ చట్టానికి పితృస్వామ్య భావజాలాన్ని భాష్యంగా చెప్పిన ఛాందసవాదులతో బిజెపి జత కట్టింది. ఇక మూడవది, ఈ విషయంలో మార్పు కావాలంటే, అత్యంత ముఖ్యులైన మహిళలతో కలిసి నాగా కమ్యూనిటీతో చర్చలు జరవడం కీలకమైనదని సూచిస్తోంది.

కుటుంబ చట్టంతో సహా గిరిజన కమ్యూనిటీలకు ప్రత్యేక రక్షణ కల్పించే రాజ్యాంగ నిబంధనలకు ఒకవైపు మద్దతునిస్తూనే, సంస్కరణల ద్వారా కమ్యూనిటీల్లోని మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు హామీ ఇచ్చేలా కమ్యూనిటీల్లో అందరూ కృషి చేయడానికి సిపిఎం మద్దతునిస్తోంది. సాంప్రదాయ చట్టాన్ని రద్దు చేయాలన్నది ఇక్కడ వాదన కాదు, దాన్ని సంస్కరించాలన్నది లక్ష్యం.

పర్సనల్ చట్టాల్లో సంస్కరణలు

పర్సనల్, సాంప్రదాయ చట్టాల్లో సంస్కరణలు అత్యవసరం. నాగాలాండ్ కేసులో చూసినట్లుగా ఏ సంస్కరణలనైనా వ్యతిరేకించే కమ్యూనిటీల్లోని రాజకీయ పలుకుబడి గల వ్యక్తులకు మద్దతిచ్చేది బిజెపి, దాని ప్రభుత్వాలే. చివరకు, చర్చిలో సంస్కరణలు తీసుకురావడానికి సంబంధించి కూడా కన్జర్వేటివ్ అభిప్రాయాలను కలిగివున్న వారి వైపే బిజెపి నిలబడుతోంది. కేవలం ముస్లిం కమ్యూనిటీకి సంబంధించి మాత్రమే బిజెపి, ఆ పార్టీ ప్రభుత్వాలు చాలా దూకుడుగా ఆ కమ్యూనిటీని లక్ష్యం చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితి, మతం ప్రమాదంలో పడిందంటూ మతతత్వ ఎజెండాను లేవదీయడానికి, ఎలాంటి మార్పునైనా వ్యతిరేకిస్తూ ప్రజలను సమీకరించడానికి కమ్యూనిటీలోని కన్జర్వేటివ్ శక్తులకు వీలు కల్పిస్తోంది. బిజెపి మెజారిటీవాద రాజకీయ చట్రపరిధి కమ్యూనిటీల్లోని సంస్కరణవాదులను ఆత్మరక్షణ వైపునకు తోయడం వాస్తవం. సంస్కరణలు తీసుకురావాలన్న ముస్లిం మహిళల డిమాండ్లను పరిశీలించడానికి ముస్లిం కమ్యూనిటీల్లోని ఛాందసవాదులు తిరస్కరిస్తున్నారు. పైగా, ముస్లిం కమ్యూనిటీ ప్రతినిధులుగా తమని తాము ప్రకటించుకునే రాజకీయ శక్తులు ఎన్నడూ ఈ సంస్కరణల అవసరం గురించి మాట్లాడలేదు. పైగా ఇందుకు విరుద్ధంగా అసమానమైన యథాతథ స్థితిని మరింత బలోపేతం చేయడానికి బిజెపి మెజారిటీవాదాన్ని వారు ఉపయోగించుకుంటున్నారు. ఇటువంటి ప్రగతిశీల నిరోధక వైఖరులు లక్షిత ప్రచారంలో బిజెపికి మాత్రమే సాయపడతాయి. అన్ని కమ్యూనిటీలకు చెందిన మహిళలకు సమాన హక్కులు కావాలన్న అత్యవసరమైన, వాస్తవికమైన అంశం నుండి దృష్టి మళ్ళించాలని కోరే భిన్న ధోరణులను వ్యతిరేకించడం అన్నిటికంటే తక్షణ అవసరంగా వుంది. చారిత్రకంగా ఇది అత్యంత వివాదాస్పదమైన అంశం. ఎందుకంటే అంతిమ విశ్లేషణలో మహిళలను నియంత్రించడంపై, కుటుంబంలో మహిళల పరాధీనతపై ఇది ఆధారపడి వుంది. ఛాందసవాద శక్తులతో ఎలాంటి రాజీ వుండబోదు. కానీ సంస్కరణల క్రమాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు గాను కమ్యూనిటీల్లో యంత్రాంగాలను ఏర్పాటు చేయాల్సి వుంది. ఈ ప్రక్రియకు సిపిఎం కట్టుబడి వుంది. ముస్లిం మహిళలతో సహా వివిధ కమ్యూనిటీల్లో పర్సనల్ చట్టాల్లో (పర్సనల్ చట్టాల్లోనివన్నీ పురుషులు రూపొందించిన భాష్యాలే) మహిళా వ్యతిరేక సాంప్రదాయాలు, పద్ధతులకు స్వస్తి పలకాలన్న మహిళల డిమాండ్‌కు మద్దతునిస్తోంది.

గోవా పౌర స్మృతి ఒక ఉదాహరణ

గోవా పౌర స్మృతి గురించి బిజెపి అదేపనిగా ఊదరగొడుతోంది. ఇటీవల, ఉత్తరాఖండ్‌లో ఒక బహిరంగ సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో యుసిసిని రూపొందించేందుకు ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నందుకు అభినందించారు. "గోవాలో యుసిసి వున్నట్లైతే, దేశంలోని మిగిలిన భాగంలో ఎందుకు వుండ కూడదు?" అని ఆయన ప్రశ్నించారు. కానీ ఆయన ఇటువంటి ప్రకటన చేయడానికి ముందు వాస్తవాలను అధ్యయనం చేయాలి. వాస్తవానికి, అటువంటి కోడ్ ఎందుకు పనిచేయదో చెప్పడానికి గోవా సివిల్ కోడ్ మంచి ఉదాహరణ. కొన్ని రంగాల్లో గోవా ఉమ్మడి పౌర స్మృతిలో ఉమ్మడి చట్టాలు వర్తిస్తాయి. కానీ ఇతర పలు రంగాల్లో మాత్రం వివిధ కమ్యూనిటీల కుటుంబ చట్టాల ప్యాకేజీగా వుంటాయి. ఇవి అసమానంగా వుంటాయి. ఉదాహరణకు, వివాహ రుజువుకు సంబంధించి కేథలిక్కులకు విడిగా నిబంధనలు వుంటాయి. చర్చిలో వివాహం చేసుకున్న వారిని పౌర చట్టంలోని విడాకుల నిబంధనల కింద మినహాయించారు. ముస్లింలు బహు భార్యత్వ వివాహాలను చేసుకోలేరు. నిర్దిష్ట పరిస్థితుల్లో, హిందూ పురుషులను బహు భార్యత్వాన్ని కలిగి వుండేందుకు అనుమతించారు. "ది జెంటిల్ హిందూ కస్టమ్స్ అండ్ యూసేజెస్ కోడ్"గా పిలవబడే గోవా కోడ్‌లో విడిగా వున్న సెక్షన్ కింద ఇది అనుమతించారు. ఇందులోని నిబంధనలు అత్యంత తిరోగమన ధోరణిలో వుంటాయి. హిందూ మహిళ 25 ఏళ్ళలోగా బిడ్డను కనకపోయినా లేదా 30 ఏళ్ళలోగా కొడుకును కనకపోయినా ఆ భర్త రెండో వివాహం చేసుకోవచ్చు. ఒకవేళ హిందూ మహిళ వ్యభిచారానికి పాల్పడితే ఆ కారణంతో విడాకులు కోరవచ్చు. కానీ పురుషుడు గనక ఆ పనే చేస్తే విడాకులకు అది కారణం కాదు. అందుకే బిజెపి గోవా కోడ్‌ను ఉటంకిస్తోందా? వారే ఇప్పుడు అక్కడ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అటువంటపుడు మహిళా వ్యతిరేక నిబంధనలు ఇంకా ఎందుకు చట్టంగా వున్నాయి? కనుక గోవా కోడ్ అనుభవం కూడా అదే చెబుతోంది. కొన్ని సందర్భాల్లో మహిళల హక్కులకు సంబంధించి మూకుమ్మడి చట్టంలో నిర్ణయించిన సమాన ప్రమాణం/కొలబద్ద అత్యంత అధ్వాన్నమైంది కావచ్చు. రెండో అంశమేమంటే ఆ గోవా కోడ్ కూడా ఇతర పౌర చట్టాలను పరిగణనలోకి తీసుకోవలసే వచ్చింది. తమ కమ్యూనిటీల్లో సామాజిక, చట్టపరమైన సంస్కరణల కోసం, అలాగే మహిళల కోసం అన్ని కమ్యూనిటీలకు చెందిన మహిళలు, వారి సంఘాలు సాహసోపేతంగా సాగించిన పోరాటాల ద్వారా సిపిఎం వైఖరి ఏమిటనేది తెలియచేయబడింది. మహిళలకు సంబంధించి సమాన హక్కులు వంటి కీలకమైన అంశాన్ని మతపరమైన అంశంగా మార్చడానికి, ఉమ్మడి పౌర స్మృతి పేరుతో సమాజాన్ని చీల్చడానికి, బిజెపి చేస్తున్న ప్రయత్నాలను సిపిఎం వ్యతిరేకిస్తోంది. సిపిఎంకి సంబంధించినంతవరకు, అన్ని కమ్యూనిటీల్లోని మహిళలకు సమాన హక్కులు అనేది కీలకమైన ప్రశ్న. ఏకరూపత సమానత్వంతో సమానం కాదు. దీనిపై పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళడానికి 21వ లా కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రాతిపదికగా చేసుకోవాలి. ఈ నివేదికను చర్చించడానికి ఎందుకు తిరస్కరిస్తున్నారో భారత ప్రజలకు బిజెపి ప్రభుత్వం తెలియచేయాలి.

# ఆలోచనాపరులు నిద్ర లేవాలి!

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి కనీస న్యాయాన్ని నిరాకరించడమే గాక, ఇక్కడి భాషా సంస్కృతులను చిన్నచూపు చూశారు. ఈ ఆర్థిక సామాజిక అక్రమ చట్రాన్ని తెలంగాణ పౌర సమాజంలోని ఆలోచనాపరులు ప్రజలకు విశదీకరించి చెప్పారు, ఉద్యమ దిశగా ప్రజలను సమాయత్త పరిచారు. ఇక్కడ 'పౌర సమాజం' అంటే మెరుగైన సమాజం కోసం ప్రజా సమూహాలను ప్రభావితం చేసే మేధావులు, కవులు, రచయితలు, గాయకులు అన్న అర్థంలో వాడుతున్నాను. వీరు కలిగించిన తెలివిడి వల్లనే తెలంగాణ రాష్ట్ర కాంక్ష ప్రజల మనసుల్లో వేళ్ళూనుకొన్నది. తెలంగాణ ఉద్యమంలోనే గాక, సాకారంలోనూ వీరి పాత్ర గణనీయమైనది. అయితే ఆ సమయంలో ఒక వర్గం ప్రజాస్వామ్యం ముసుగులో ఉద్యమానికి సారథ్యం వహించిన సందర్భంలో పౌర సమాజం ఆచితూచి అడుగులు వేయలేకపోయింది. దాని ఫలితంగానే నేటి ప్రభుత్వ విధానాల విషయంలో చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఏర్పడుతున్నది. తెలంగాణ ఉద్యమం తర్వాత ఈ ప్రాంత ప్రజల మౌలిక విముక్తి జరుగుతుందని నమ్మబలికిన నాయకుడు అధికారంలోకి వచ్చాక ఈషణ్మాత్రం ఆ దిశగా అడుగులు వేయలేదు. ప్రజల ఆకాంక్షలను ఏకపక్షంగా గాలికి వదిలేసాడు. తన మార్గంలో ఇష్టారాజ్యంగా పాలన కొనసాగించాడు. ఈ వైఫల్యాన్ని పౌర సమాజం వ్యతిరేకించలేకపోవడం అటుంచితే, కనీసం సరైన నిరసనను కూడా వ్యక్తపరచలేకపోయింది. అందువలన తెలంగాణ ప్రజానీకానికి, ఆలోచనాపరులకు మధ్య పైకి కనిపించని ఒక అగాధం ఏర్పడింది. ప్రభుత్వం పౌర సమాజంలో నుంచి తన పల్లకీని మోసే తైనాతీలను అక్కున చేర్చుకొన్నది. వారు అందుకు అనుగుణంగా ప్రజల సాధకబాధకాలపై కలమెత్తే, గళమెత్తే తమ సృజనాత్మకత క్రియలను నిద్రపుచ్చారు. తెలంగాణ సాంస్కృతిక సారథుల పేరిట బందీ అయిన కవులు, కళాకారుల స్వేచ్ఛకు లక్ష్మణరేఖ గీయడంతో వారు కేవలం ప్రభుత్వ పథకాలకు ప్రచారకులుగా మిగిలిపోయారు. పాలకవర్గాలు ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియాలను నయానా భయానా తమ చెప్పుచేతుల్లో ఉంచుకునే, వాటిని ప్రత్యక్షంగానో పరోక్షంగానో హస్తగతం చేసుకొనే ప్రక్రియకు శ్రీకారం చుట్టాయి. ఫలితంగా ఆయా యాజమాన్యాలు




ప్రభుత్వ మూస వార్తల పాలసీలకు తలొగ్గాల్సి వస్తున్నది. తొమ్మిదేళ్ళ పాలన తర్వాత ప్రభుత్వ విధి విధానాల పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. కనీసం ఇప్పుడైనా పౌర సమాజం క్రియాశీలకంగా వ్యవహరించాలి. పాలనా పద్ధతులపై వ్యతిరేకతతో ఉన్న తెలంగాణ జన సామాన్యానికి వారి చేతిలో ఉన్న ఓటు హక్కును సరైన దిశలో ఉపయోగించుకునేలా దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత తెలంగాణ ఆలోచనాపరులపై ఉన్నది. రానున్న నాలుగైదు నెలల కాలంలో తెలంగాణ పౌర సమాజం నిద్ర నటించకుండా, ఏ మాత్రం తాత్సారం చేయకుండా సమాజాన్ని మేల్కొల్పాల్సిన గురుతర బాధ్యతను నిర్వర్తించాలి.

## విజయవంతంగా ఆర్వీఎఫ్ 10వ ఆవిర్భావ వారోత్సవాలు



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి:రాయలసీమ ప్రాంత విద్యార్థుల , యువకుల సమస్యలపై , సీమ హక్కులకై , ఉపాధి , ఉద్యోగాల కోసం , ప్రత్యేక రాయలసీమ రాష్ట్రమే లక్ష్యంగా పోరు బాట సాగిస్తున్న ఆర్వీఎఫ్ రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఆవిర్భవించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆర్వీఎఫ్ 10వ ఆవిర్భావ వారోత్సవాలను కర్నూలులోని శ్రీమేధ కళాశాలలో ఆర్వీఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు నాగరాజు అధ్వర్యంలో ఆర్వీఎఫ్ రాష్ట్ర నేతలు విద్యార్థినీలతో కేక్ కట్ చేశారు.అనంతరం విద్యార్థినీలకు ఆర్వీఎఫ్ ఆశయాలు వివరించారు.ఈ సందర్భంగా ఆర్వీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు దామోదరం నాగన్న మాట్లాడుతూరాయలసీమ అస్థిత్వం కోసం , ఆత్మగౌరవం కోసం , సీమ హక్కులకై , వెనుకబాటు తనంపై పోరుబాట సాగించేందుకు 2014 సంవత్సరం జూలై 13 తేదీన నంద్యాల జిల్లా కేంద్రం నంద్యాలలో ఆర్వీఎఫ్ ఆవిర్భవించిందని , ఈ 9 సంవత్సరాల కాలంలో అనేక సమస్యలపై పోరాటం చేయడం జరిగింది. ఎన్నో సమస్యల పరిష్కారానికై ఆర్వీఎఫ్ నడుం బిగించింది. రాయలసీమ జిల్లాలలో బలమైన ఉధ్యమం నడిపిన ఆర్వీఎఫ్. నాలుగు జిల్లాలలో ఎప్పటికప్పుడు విద్యార్థి , ప్రజా సమస్యలపై పోరుబాట సాగిస్తుంది. ఈ ఆవిర్భావ వారోత్సవాలు సీమ నాలుగు జిల్లాలలో నిర్వహించి నూతన కమిటీలు వేయనున్నట్లు రవీంద్రనాథ్ , నాగన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఎఫ్ మాజీ కర్నూలు జిల్లా కార్యదర్శి బాలరాజు , కర్నూలు నగర నేతలు సురేంద్ర , ప్రకాష్ , శ్వేత , సాయి ప్రియ , తులసి తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా సహస్ర ఘట్టాభిషేకం



వేదాద్రి జూలై 13 ప్రజాపాలన ప్రతినిధి: వేదాద్రిలో నె లకొని ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సకల జనులు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రసిద్ధి చెంది న పుణ్య క్షేత్రమైన స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న, శ్రీ యోగానంద లక్ష్మీ నరసిం హ స్వామి వారి దేవస్థానము నందు నెలకొనియున్న క్షేత్రపాలక శ్రీ పార్వతి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వా రి దేవాలయము నందు లోకకళ్యాణార్ధం, సకల జను లు ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని శ్రీ పార్వతీ సమేత విశ్వేశ్వర స్వా మి వారికీ స్వస్తిశ్రీ చాంద్రమాన శోభకృత్ నామ సం.ర ఆషాడ బహుళ ఏకాదశి గురువారం నుండి దేవస్థాన అర్చకులు, సిబ్బంది మరియు భక్తుల సహాయ సహకారములతో, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త ఇం దిరాదత్తు అధ్వర్యంలో దేవస్థాన కార్యనిర్వహ ణాధి కారిణి శ్రీమతి శిరిపరపు హేమలత దేవి పర్యవేక్షణ లో వైభవంగా "సహస్ర ఘట్టాభిషేకము జరిపారుఈ కార్యకముములో వేదాద్రి గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతి స్కూల్ ఎత్తివేత పై జిల్లా కలెక్టర్ స్పందించాలి: కర్నాకుల డిమాండ్

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :వేలకు వేలు వసూలు చేస్తూ, పిల్లల



జీవితాలతో ఆటలు ఆడుతున్న జగ్గంపేట రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు .గురువారం నాడు జగ్గంపేట మండలం రామవరం గ్రామం రంగవల్లి నగర్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కార్పొరేట్ స్కూల్ గా పేరు చెప్పుకుంటూ అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చి, మారుస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు .జగ్గంపేటలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు చదువుతుండగా ఆ తరగతులను ఎత్తివేస్తున్నట్టు ఎవరికీ తెలియకుండా చర్యలు తీసుకోవడం చాలా దారుణం అన్నారు .ఈ విషయంలో తల్లిదండ్రులు ఏమీ చేయలేని అయోమయ పరిస్థితిలో పడిపోయారని ,పిల్లలను ఏ స్కూల్లో జాయిన్ చేయాలో తెలియక, వేరే స్కూలుకి జాయినింగ్ చేస్తుంటే అధిక మొత్తంలో కార్పొరేట్ స్కూల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు.విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ పై, యాజమాన్యంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకుని, తిరిగి నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో %సూ×ఖీఖ% జిల్లా ఉపాధ్యక్షులు అంజిబాబు, రైతు కూలీ సంఘం నాయకులు సురేష్, రంగవల్లి నగర్ నాయకులు సోమరాజు, %ూూాఔ% స్త్రీ విముక్తి నాయకులు దేవి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వీజీఆర్‌కు అరుదైన నాటా పురస్కారం




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ఇటీవల అమెరికాలోని డల్లాస్ నగరంలో అత్యంత వైభవంగా జరిగిన నాటా-2023 వేడుకల్లో విజయవాడ నగరానికి చెందిన ప్రముఖ మధుమేహ వైద్య నిపుణులు డాక్టర్ కె.వేణుగోపాలరెడ్డి (వీజీఆర్)కు అరుదైన నాటా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా గురువారంనాడు మొగల్రాజపురం లోని డాక్టర్ వీజీఆర్ డయాబెటిస్ హాస్పటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ వీజీఆర్ మాట్లాడుతూ, గడచిన 17సంవత్సరాలకుపైగా మధుమేహ వ్యాధి నియంత్రణ, నివారణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ చైతన్యం తీసుకొస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇప్పటివరకు దాదాపు 10లక్షల మంది పాఠశాల, కళాశాల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా వ్యాస రచన పోటీలు నిర్వహించడం ద్వారా మధుమేహ వ్యాధిపై పూర్తి అవగాహన కల్పించామని చెప్పారు. నవంబరు 14 వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి 4వేలకు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను ఇప్పటికీ కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. వ్యాధి నియంత్రణ కోసం తెలుగు, ఇంగ్లీషు భాషల్లో డాక్టర్ వీజీఆర్ డయాబెటీస్ అట్లాస్ పేరిట ప్రత్యేక పుస్తకాన్ని రూపొందించినందుకు డాక్టర్ వీజీఆర్‌ను తెలుగు రాష్ట్రాల గవర్నర్లు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అభినందించి వాటికి ముందు మాటను కూడా రాయడం జరిగిందని చెప్పారు. వీజీఆర్ ట్రస్టు నుంచి ఇప్పటివరకు దాదాపు 8లక్షల పుస్తకాలను వివిధ వర్గాల ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామని పేర్కొన్నారు. నాటా వేడుకల్లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల నడుమ నాటా పురస్కారాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మధుమేహ వ్యాధి నియంత్రణ, నివారణ కోసం డాక్టర్ వీజీఆర్ చేసిన సేవలకు గాను నాటా పురస్కారాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే పర్యావరణంపై ఉన్న మక్కువతో దాదాపు 40వేల మొక్కలను కడియం నర్సరీ నుంచి తీసుకువచ్చి 25గ్రామాల ప్రజలకు, హాస్పటల్‌కి వచ్చే రోగులకు ఉచితంగా అందజేశామని పేర్కొన్నారు. ఈ ఏడాది నవంబరు 14న వరల్డ్ బయాబెటిస్ సందర్భంగా వీజీఆర్ డయాబెటిస్ అట్లాస్ బుక్‌ను హిందీ భాషలో ఆవిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాటా పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా నగరానికి చెందిన పలువురు వైద్య ప్రముఖులు డాక్టర్ వీజీఆర్‌కు అభినందనలు తెలిపారు.

## డిజిటల్ విద్య ద్వారా సాంకేతికను జోడించి, ఆధునిక పద్ధతుల్లో బోధించండి..

### జిల్లా డీఈవో తాహేరా సుల్తానా..!




పెడన, జులై 13 ప్రజాపాలన :,డిజిటల్ విద్య ద్వారా సాంకేతికను జోడించి ఆధునిక పద్ధతిలో విద్యాబోధన చేయాలన్నది జగనన్న ప్రభుత్వ లక్ష్యమని కృష్ణా జిల్లా డీఈఓ తాహేరా సుల్తానా అన్నారు. పెడన మండలం నందమూరు వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో బుధ, గురువారాలు ఉపాధ్యాయులకు డిజిటల్ విద్యలో సాంకేతికను అందించే ప్రక్రియపై జరుగుతున్న శిక్షణా తరగతులను తాహేరా సుల్తానా సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో తాము నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో విద్యార్థులకు నేర్పితే శిక్షణ యొక్క లక్ష్యం నెరవేడుతుందన్నారు. జిల్లాలో అన్ని యాజమాన్యాల లో పనిచేస్తున్న ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులకు జులై 3 నుండి 15 వరకు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలకు అంతరాయం లేకుండా ఒక్కొక్క స్పెల్ కు రెండు రోజులు చొప్పున 5 స్పెల్ లలో జిల్లాలోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్, స్మార్ట్ టీవీ బై జూసు వినియోగం మరియు ఈ-కంటెంట్ పై జరగనున్నదని డిఇఓ తెలిపారు. దశలవారీగా జరిగే ఈ శిక్షణలో భాగంగా జిల్లాలోని మచిలీపట్నం కంకిపాడు, బాపులపాడు పెదపారుపూడి, మండలాల నుండి దాదాపు 900 మంది ఉపాధ్యాయులు వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో దశల వారీగా శిక్షణలో పాల్గొంటున్నట్లు డీఈవో తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణార్థులను ఉద్దేశించి డి .ఈ. ఓ ,తాహేరా సుల్తానా, బందరు, గుడివాడ డివిజన్లో ఉప విద్యాశాఖ అధికారి యు. వి సుబ్బారావు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా బోధనలో విప్లవాత్మకమైన మార్పులు ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు తమలోని నైపుణ్యాలకు పదును పెట్టి నూతన ఒరవడితో విద్యాబోధనకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలు తరగతి గదిలో విద్యార్థినీ విద్యార్థులకు అందించి డిజిటల్ శిక్షణ లో సాంకేతికను జోడించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వం డిజిటల్ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తాహేరా సుల్తానా అన్నారు. ఇందులో భాగంగా నాడు నేడు ఫేస్ వన్ కింద 15,715 పాఠశాలల్లో 30,213 ఐ.ఎఫ్.పి.లు, 10,038 స్మార్ట్ టి.విలు ప్రభుత్వం సమకూర్చిందన్నారు. ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులకు దాదాపు 5,18,000 కంటెంట్ గల ట్యాబులు పంపిణీ చేశారన్నారు. ఉపాధ్యాయులు వీటిని ఉపయోగించి వారి సాంకేతికను జోడించి నూతన పద్ధతులతో బోధనకు శ్రీకారం చుట్టాలని డిఈవో పిలుపు ఇచ్చారు. . ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాధ శ్రీనివాసరెడ్డి, పరస్పాండెంట్ కే కుమార్ బాబు, హెచ్ ఓ డి ఎస్ వి సి గుప్తా, పెడన మండల విద్యాశాఖ అధికారి 2 , హరినాధ బాబు శిక్షణార్థులైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి అతలాకుతలమైన బందరు..!

### జనజీవనం స్తంభన..! ప్రధాన రహదారులన్నీ జలమయం..!



మచిలీపట్నం జూలై 13 . ప్రజాపాలన: గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి బందరు నగరం చిగురుటాకులా వణికింది. రోజువారీ కార్యక్రమాలు చేసుకునే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రధాన రహదారులన్నీ డ్రైనేజీలను తలపించాయి. ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోవడంతో మోటార్ సైకిళ్ళు, ఆటోలు కదలక మొరాయించాయి. జిల్లా కోర్టు సెంటర్లో పాల ప్యాకెట్లు కూడా వర్షపు నీటిలో కొట్టుకుపోయాయి. ఏ వీధి చూసినా మోకాలి లోతు నీళ్లతో ఉండడం వల్ల ప్రజా జీవనం స్తంభించింది. ప్రధాన రహదారి అయిన లక్ష్మీ టాకీస్ సెంటర్ నుండి రేవతి టాకీస్ సెంటర్ వరకు మోకాలి లోతులో వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలెవ్వరూ బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది. కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ వర్షపు నీటికి తోడు డ్రైన్స్ లో ఉన్న మురుగునీరు కూడా రహదారులపై పొంగి ప్రవహించాయి. ప్రధాన రహదారులే ఇలా ఉంటే, పల్లపు ప్రాంతాలైన ఈడేపల్లి, నారాయణపురం, నిజాంపేట, గానుగ కొట్టు సెంటర్, తదితర తదితర ప్రాంతాలన్నీ వర్షపు నీటిలో తడిసి ముద్దయ్యాయి. మోకాలి లోతు నీరు ప్రవహించడం వల్ల ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎక్కడి బళ్ళు అక్కడే మొరాయించాయి. దాదాపు ఐదారు గంటలపాటు వర్షపు నీరు ప్రధాన రహదారులపై పొంగి ప్రవహించాయి. ఉదయం నుండి వాతావరణం చల్లగా ఉండడంవల్ల చిరు వ్యాపారులు వ్యాపారాలు నడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బట్టల దుకాణాలు, ప్రధాన మార్కెట్ కూడా బోసి పోయి కనిపించింది. కాస్త వర్షం వస్తే చాలు, బందరు ప్రజల బాధలు వర్ణనాతీతం. వర్షం తగ్గాక , పల్లపు ప్రాంతాల్లో సైతం మురుగునీరు ప్రవహించడం వల్ల దోమలు బెడద ఎక్కువై డెంగ్యూ , మలేరియా జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంది. నగరపాలక సంస్థ అధికారులు వర్షం తగ్గిన వెంటనే డ్రైయిన్లలో ఉన్న మురుగుని తోడించి, ఎక్కడికక్కడ బ్లీచింగ్ కొట్టించి ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## గిలకలదిండి మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విజయవంతంగా ముగిసిన సాగర కవచ్ మాక్ డ్రిల్



మచిలీపట్నం జూలై 13 . ప్రజాపాలన: కృష్ణ జిల్లా ఎస్పి పి. జాషువా ఆధ్వర్యంలో బందర్ ఏ ఆర్ డి ఎస్ పి కె.వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో గిలకలదిండి మెరైన్ సిఐ ఎం. శ్యామ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సాగర్ కవచ్ తీరప్రాంత రక్షణ భద్రత మాక్ డ్రిల్ లో భాగంగా మచిలీపట్నం తీరప్రాంతంలో మరియు పట్టణం లోని బస్టాండ్, రైల్వే స్టేషన్, బెల్ కంపెనీ, రాడర్ కేంద్రం, లైట్ హౌస్, భరత్ సాల్ట్ ఫ్యాక్టరీ ప్రాంతంలలో గట్టి బందోబస్త్ ఏర్పాటు చేసిన గిలకలదిండి మెరైన్ పోలీస్ మరియు బందర్ పట్టణ లా అండ్ ఆర్డర్ పోలీస్, తీరప్రాంతముల ద్వారా ఉగ్ర ముకలు దేశంలోకి ప్రవేశించి పట్టణంలో వున్నా ప్రముఖ ప్రదేశాలపై దాడి చేసే అవకాశాలు ఉన్నందున తీరప్రాంత గస్తీ నీ మరియు పట్టణ భద్రతను పరిశీలించేందుకు సాగర్ కవచ్ మాక్ డ్రిల్ లో భాగంగా ఇండియన్ నేవీ,కోస్ట్ గార్డ్,కోస్టల్ సెక్యూరిటీ విభాగాలు మరియు కృష్ణ జిల్లా లా అండ్ ఆర్డర్ పోలీస్ లు సాగర్ కావచ్ బందోబస్త్ లో పాల్గొన్నారు. ఉన్నతాధికారుల సూచనలు మరియు సలహాలు పాటించి ముష్కర మూకల ప్రవేశం జరగకుండా సాగర్ కావచ్ బందోబస్త్ జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది, ఈ సాగర్ కవచ్ మాక్ డ్రిల్ కు జిల్లా నోడల్ అధికారిగా బందర్ ఏ ఆర్ డి ఎస్ పి కె. వెంకటేశ్వర రావు మరియు గిలకలదిండి మెరైన్ సీఐ ఎం.శ్యామ్ కుమార్ మరియు పట్టణంలో వున్నా లా అండ్ ఆర్డర్ అధికారులు మేరైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగార్జున స్కూల్ బస్సుకి తృటిలో తప్పిన ప్రమాదం



ఎన్టీఆర్ జిల్లా, ప్రజా పాలన ప్రతినిధి: తిరువూరు మండలం చిట్టెల గ్రామ వంతెన వద్ద అదుపుతప్పి రోడ్డు ప్రక్కకు వెళ్లిన నాగార్జున స్కూల్ బస్సు.40 మందికి పైన పిల్లలు బస్సులో వున్నారు. పిల్లలు అందరూ క్షేమంగా వున్నారు.ఇలా రోజు ఎదో ఒకచోట ఇలా స్కూల్ బస్సులు ప్రమాద అంచులు దాకా వెళ్లి వస్తున్నాయి.ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే అందులో ఉన్న పిల్లలు పరిస్థితి ఏంటి!.రవాణా శాఖ అధికారులు స్కూల్ బస్సులు ఫిట్నెస్గా ఉన్నాయా లేవా అని తనిఖీలు చేపట్టారా లేదా?ఏదైనా జరగరాని ప్రమాదం జరిగి పిల్లలకు ఏమైనా అయితే రవాణా శాఖ అధికారులు బాధ్యత తీసుకుంటారా లేకపోతే స్కూల్ యాజమాన్యం వాళ్ళు బాధ్యత తీసుకుంటారా.ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు స్పందించి తిరువూరు నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రయివేట్ పాఠశాలల బస్సులు తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పాఠం శెట్టి సూర్యచంద్రను పరామర్శించిన జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా కిర్లంపూడి జులై 13: జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్యచంద్ర తండ్రి నారాయణమూర్తి (చిట్టిబాబు) ఇటీవలే మరణించడంతో సూర్యచంద్ర కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముందుగా నారాయణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పాఠం శెట్టి రవి, క్లస్టర్ ఇంచార్జి పాఠం శెట్టి మురళీకృష్ణ, కుంచే తాతాజీ, కర్నాకుల పెద్దకాపు, పాఠం శెట్టి కొండరాజులు, పాఠం శెట్టి నాగేశ్వరరావు, బూరుగుపూడిఫిషర్ మాన్ సొసైటీ ఛైర్మన్ మురా సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మొదటి ర్యాంకు రావాల్సిందే..!

**జనన, మరణ ధృవీకరణ పత్రాలు తీసుకోవాలన్నా ఫీడ్ బ్యాక్ ఇవ్వాల్సిందే**

**నగర పాలక సంస్థ ఉద్యోగులతో పాటు బంధువులు, స్నేహితుల నుంచి కూడా**



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి: కర్నూలు నగర పాలక సంస్థకు 2023 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మొదటి ర్యాంకు తీసుకురావాలని అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిదులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కార్యాలయంలోని ఉద్యోగులతో పాటు వారి బంధువులు, స్నేహితులతో స్వచ్ఛ సర్వేక్షన సిటిజన్స ఫీడ్ బ్యాక్ చేయిస్తున్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని 52 వార్డులలో పారిశుధ్యం మెరుగుపడిందని ఫోన నెంబరును లాగిన చేసి ఆ నెంబరుకు ఓటీపీ రావడంతో దానిని సబ్మిట్ చేసి స్వచ్ఛ సర్వేక్షన సిటిజన్స ఫీడ్ బ్యాక్ చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 1న నుంచి ప్రారంభించారు. 2021, 2022 సంవత్సరంలో నగర ప్రజల సహకారంతో కర్నూలు దేశవ్యాప్తంగా 179 నుంచి 55వ స్థాయి, రాష్ట్ర వ్యాప్తంగా 2వ స్థాయికి చేరిందని ప్రస్తుతం 2023 సంవత్సరానికి మొదటి స్థాయి రావాలని అధికారులు శ్రమిస్తున్నారు. 1,50,000 మందితో ఫీడ్ బ్యాక్ చేయిస్తే మొదటి ర్యాంకు వస్తుందని అధికారులు అంచనా వేసారు. అలా ర్యాంకు వస్తే పారిశుధ్య కార్మికులకు విలువకట్టలేని ప్రోత్సాహకాలు అందించిన వారవుతారని అధికారులు ప్రజలకు చెబుతున్నారు. అధికారులు, ఉద్యోగులతో పాటు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, కార్పొరేటర్లు, స్థానిక చోటా మోటా నాయకులు స్వచ్ఛ సర్వేక్షన సిటిజన్స ఫీడ్ బ్యాక్‌ను బలవంతంగా చేస్తున్నారు.

**దరఖాస్తు కోసం వచ్చిన వారి నుంచి కూడా ఫీడ్ బ్యాక్..**

అధికారుల ప్రయత్నాలు ఎట్లా ఉన్నాయంటే చివరికి మరణ, ధృవీకరణ పత్రాల కోసం కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకునే వారి నుండి కూడ బలవంతంగా సర్వేక్షన ఫీడ్ బ్యాక్ చేయిస్తున్నారు. దరఖాస్తు చేసుకోవాలంటే ముందుగా దరఖాస్తుదారుల నెంబరు ఇప్పించుకుని దానిని ఫీడ్‌బ్యాక్ లింక్ జతచేసి లాగిన అయ్యాక ఓటీపీ నెంబరు వచ్చిన తరువాత దరఖాస్తు ఇస్తున్నారు. దీని కోసం ప్రత్యేకంగా ఓ సచివాలయ ఉద్యోగికి టేబుల్, కుర్చీ వేసి కూర్చోబెట్టారు. ఇలా అందరితో బలవంతంగా చేయిస్తే మొదటి ర్యాంకు రాకుండా ఉంటుందా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దితే ప్రజలే స్వచ్ఛందంగా ఫీడ్‌బ్యాక్ ఇస్తారని, ఇలా బలవంతంగా ఎంత మంది చేస్తారని కొందరు గుసగుసలాడుతున్నారు.

**రద్దీగా జనన, మరణ ధృవీకరణ జారీ కేంద్రం**

మంగళవారం కార్యాలయ పనివేళల్లో కమిషనర్, అడిషనల్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులతో కలిసి స్వచ్ఛ సర్వేక్షన సిటిజన్స ఫీడ్ బ్యాక్‌పై కౌన్సిల్ హాలులో సమావేశం నిర్వహించారు. సుమారు గంట పాటు సమావేశం నిర్వహించడంతో జనన, మరణ ధృవీకరణ జారీ కేంద్రం వద్ద ప్రజల రద్దీ పెరిగింది. ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసలతో వచ్చిన ప్రజలను పట్టించుకోకుండా కేవలం ఫీడ్‌బ్యాక్‌పై అధికారులు శ్రద్ధ తీసుకోవడం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు.

**పర్యవేక్షణ కరువు**

పారిశుధ్య కార్మికులు వార్డుల్లో పని చేస్తున్న వారిపై పర్యవేక్షణ కరువైంది. ఇళ్లలో నుంచి వచ్చే వ్యర్థాలను తడి..పొడి చెత్తలుగా వేర్వేరు చేయాలనే లక్ష్యంతో క్లాప్(స్వచ్ఛ ఆంధ్రప్రదేశ) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వచ్ఛ సర్వేక్షణ్-23 ఉత్తమ ర్యాంకు రావాలంటే చెత్త సేకరణ వేర్వేరుగా చేయాలని నిబంధన ఉంది. అయితే అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కార్మికులు చెత్తను వేర్వేరుగా చేయకుండా వాహనాల్లోకి వేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్లాస్టిక్‌ను నియంత్రించాలని ఉన్నతస్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్న క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదు.

**నగరంలో 1.13 లక్షల గృహాలు..**

నగరంలో 1.13 లక్షల గృహాలతో పాటు వాణిజ్య సముదాయాల నుంచి ప్రతి రోజూ 190 టన్నుల తడి, పొడి చెత్తను సేకరిస్తున్నారు. నగర పరిధిలో సుమారు 1200 మంది పారిశుధ్య కార్మికులు ఉన్నారు. వీరితో పాటు ట్రాక్టర్లు, టిప్పర్లు, పెద్ద, చిన్న కంప్యాక్టర్లు, ఎక్స్‌కవేటర్లు, బుల్డోజర్లు, గల్పర్లు ఇలా మొత్తం 63 యంత్రాలు పని చేస్తున్నాయి. క్లాప్ కార్యక్రమంలో భాగంగా 71 చెత్త తరలింపు ఆటోలు వచ్చాయి. ఇంత ఉన్న కూడా పారిశుధ్య సమస్యను పరిష్కరించేందుకు అధికారులు శ్రద్ధ చూపలేకపోతున్నారు. తడి, పొడి, ప్రమాదకర పరికరాల సేకరణ కోసం ప్రతి ఇంటికి మూడు రంగుల డబ్బాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సుమారు రూ. 2 కోట్ల నిధులతో నగరంలో 3.50 లక్షల డబ్బాలు పంపిణీ చేయాలని ఉంది. అయితే ఇప్పటి వరకు 45 శాతం డబ్బాల పంపిణీ మాత్రమే చేసినట్లు అదికారులు తెలుపుతున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్నట్లు వార్డు సచివాలయ సిబ్బంది మస్టర్లలో చూపిస్తున్నారు. అయితే ఇక్కడ వేరు చేస్తున్న సందర్భాలు తక్కువగా ఉన్నాయి. కొన్ని వార్డుల్లో మాత్రమే చెత్తను వేరు చేస్తున్నారు. ప్రతి ఇంటికి క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి రోజు పారిశుధ్య కార్మికులు ఆ క్యూఆర్ కోడ్‌ను స్కానింగ్ చేయాల్సి ఉంది. చెత్తను వేరు చేయడం లేదని గత సంవత్సరం 70 మంది సచివాలయ శానిటరీ సిబ్బందికి నోటీసులు జారీ చేశారు. ఇప్పటికీ వారిలో మార్పు రాలేదు. చెత్తను సేకరించేందుకు ఒక్కో ఆటోకు నెలకు సుమారు రూ. 63,700 చెల్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**బలవంతంగా చేయిస్తే ఎలా?: మల్లీశ్వరి**

మా ఇంటి వద్ద రెండు రోజులకు ఒక్కసారి వచ్చి చెత్తను తీసుకుపోతున్నారు. అలాంటప్పుడు నగరం సుందరంగా ఉందని ఎలా నమ్మగలం? జనన ధృవీకరణ పత్రం దరఖాస్తు చేసేందుకు వస్తే బలవంతంగా ఫోన నెంబరు తీసుకుని దానికి ఓటీపీ వచ్చాక అప్పుడు దరఖాస్తు ఫారం ఇస్తున్నారు.

## ప్రజలందరి మన్ననలు పొందుతున్న ప్రజా ప్రభుత్వం మనది

**నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**





పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 13 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలోని 20వ వార్డు అనగా రామిరెడ్డి పేట పరిధిలో గల సచివాలయం నందు ప్రభుత్వ అధికారులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలసి "జగనన్న సురక్ష" క్యాంపుని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే 99% అర్హత ఉన్న లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందని తెలిపారు చిన్న చిన్న కారణాలతో 1% వర్తించని లబ్ధిదారులకు ఈ "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా న్యాయం జరుగుతుందన్నారు, అదే విధంగా ఆదాయ, కుల, జనన మరణ, తదితర 11 రకాల సర్టిఫికెట్లను పైసా ఖర్చు లేకుండా లబ్ధిదారులకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. సోమవారం 20వ వార్డ్ లోని సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న వివిధ అర్జీలను తక్షణమే పరిశీలించి అర్హత కలిగిన ధ్రువీకరణ పత్రాలను గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డ్ ఇన్చార్జిలు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పెద్ద ఎత్తున వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోడా బండ్లు వద్దు రెస్టారెంట్ ముద్దు అంటున్న సెబ్ అధికారులు



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం మండలం రాజుపాలెం గ్రామ శివారులో గల ప్రభుత్వ వైన్ షాపు ప్రక్కన ఉన్న ప్రైవేటు రెస్టారెంట్లో దళారులు అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని సెబ్ అధికారులకు ఫోన్ సమాచారం ఇచ్చినప్పటికీ వస్తున్నారే కానీ రెస్టారెంట్ ను గానీ రెస్టారెంట్ పక్కన ఉన్న బడ్డీ షాప్ లో కూడా కైని గుట్కా తో పాటు సకలం మందుబాబులకు అందజేస్తున్న పట్టించుకోలేదు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు రాజుపాలెం మండలం రాజుపాలెం గ్రామ శివారులో ఉన్న వైన్ షాప్ దగ్గర యాజమాన్యం చెప్పిందే వేధంగా చేసేదే శాసనంగా పక్కనే షాపు కూడా పెట్టి మందుబాబులకు అందుబాటులో ఉండే విధంగా మంచినీరు గ్లాసులు సిగరెట్లు కైని గుట్కాలు తినుబండారాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇంత ఖరీదు ఏమిటని అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ ఉన్న పలుమార్లు మందుబాబులు గ్రామస్తులు సెబ్ అధికారులకు పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ పెట్టి కేసులు కూడా నమోదు చేయలేదని ఈ విషయంపై పలు అనుమానాలకు దారి తీస్తుందని గ్రామ మహిళలు మందుబాబులు ఆవేదన వ్యక్తం చేసినారు ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి పట్టించుకోని అధికారులపై వేటు వేయాలని గ్రామస్తులు మందుబాబులు కోరినారు.

## అభివృద్ధి చేసిన వారికి ఓటేయండి: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జులై 13 ప్రజాపాలన ప్రతినిధి పట్టణ పరిధిలో పదో వార్డులో జగనన్న సురక్ష క్యాంపులలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ క్యాంపులో భాగంగా అర్జీదారులకు సంబంధించిన ధ్రువపత్రాలను ఆయన వారికి అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిగామను 30 ఏళ్ళు పాలించిన నాయకులు చేయలేని పనులను. మేము అధికారంలోకి వచ్చాక 3 ఏళ్ళలో చేసి చూపించామన్నారునందిగామలో ఒక పార్టీ దేవినేని వెంకటరమణ పేరును వాడుకుంటుంది.. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకోవటం తప్పమీరు దేవి నేని వెంకటరమణలా పనిచేయలేదన్నారునందిగామ కు రెవెన్యూ సబ్ డివిజన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రెండు అర్బన్ హెల్త్ సెంటర్లు, ఓపెన్ జిమ్, శివాలయం అభివృద్ధి, రోడ్ల విస్తరణ లో భాగంగా సీఎం రోడ్డు- చందర్లపాడు రోడ్డు -రామన్నపేట రోడ్డు అభివృద్ధి, త్వర లో ఏర్పాటు చేయనున్న మహిళా కళాశాల, 100 పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం, వ్యవసాయ పరిశోధన కేంద్రం, ఇంటింటికి తాగునీటి కుళాయి పనులు, మున్సిపాలిటీ అబ్ గ్రేడేషన్, 15 కోట్ల తో డ్రైనేజీల నిర్మాణం, 2 వేల మందికి ఇళ్ల పట్టాలు, కోవిడ్ కేర్ సెంటర్ ఇవన్నీ మేము కేవలం రెండేళ్లలో చేసామన్నారుగత ఐదేళ్లు పరిపాలించిన మాజీ ఎమ్మెల్యే నందిగామకు ఏం అభివృద్ధి చేశారో ప్రజలంతా చూశారు .మీకు ఎవరి పరిపాలన నచ్చితే.ఎవరు అభివృద్ధి చేశారని భావిస్తే.. మీ మనసాక్షిగా వారికే ఓటెయ్యండన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నెలాఖరుకు 14,821 జగనన్న ఇళ్లు పూర్తి



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి:వైఎస్సార్ జగనన్న కాలనీల్లో నెలాఖరు నాటికి 14,821 గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని ఇచ్చిందని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కే వెంకటనారాయణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యంలో ఇప్పటికే 13,905 నిర్మాణాలు పూర్తి కాగా, మిగిలిన 916 గృహ నిర్మాణాలు కూడా తుది దశకు చేరుకున్నాయన్నారు. జిల్లాలోని 364 జగనన్న కాలనీల్లో 39,331 గృహ నిర్మాణాలను ప్రారంభించినట్లు చెప్పారు. ఆర్‌సీ దశలో 1188, రూఫ్ లెవెల్‌లో 1977, బేస్‌మెంట్ దశలో 10,513, బీబీఎల్ దశలో 11,748 ఉన్నాయని తెలిపారు. మూడో ఆప్షన్ కింద ఉన్న 11,178 గృహ నిర్మాణాలను కూడా సకాలంలో పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. బిలో బేస్‌మెంట్ లెవెల్ నుంచి బేస్‌మెంట్ లెవెల్ వరకు తీసుకువచ్చే బాధ్యతను ఆయా మండలాల్లోని ఎంపీడీఓ, తహసీల్దార్, ఏపీఓలకు జిల్లా కలెక్టర్ బాధ్యతలు అప్పగించారని, బేస్‌మెంట్ లెవెల్ నుంచి ఇళ్లు పూర్తి అయ్యేంతవరకు తాము బాధ్యత వహించాల్సి ఉందన్నారు. ఈ నెల 12వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల పురోగతిలో కర్నూలు జిల్లా 94 శాతం సాధించి 5వ స్థానంలో నిలిచిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా ఆయా గృహ నిర్మాణాలను కూడా పూర్తి చేసి మొదటి స్థానంలో నిలిచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

## నూతన ఎంపీపీ గా కొలుసు రమాదేవి



వత్సవాయి జూలై 13 ప్రజాపాలన ప్రతినిధి: మండల నూతన ఎంపీపీగా కొలుసు రమాదేవిఎంపికఅయ్యా రు గతంలో పనిచేసిన అధ్యక్షులు చెంబేటి వెంకటే శ్వర్లు అకాల మరణం చెందడంతో ఆంధ్రప్రదేశ్ ఎన్ని కల సంఘం ఆదేశాల మేరకు గురువారం నాడు మం డల పరిషత్ కార్యాలయం నందు అధ్యక్ష ఎన్నిక ని ర్వహిం చారు. ఈ సందర్భంగా మండల పరిషత్ స భ్యులు ఏ కగ్రీవంగా వత్సవాయి ఎంపిటీసీ 2 సభ్యు రాలైన కొలుసురమాదేవినిఎన్నుకున్నారు. అనంతరం జరి గిన ఎంపీపీ సన్మాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉద యభాను పాల్గొని నూతనంగా ఎన్నికైన కొలుసు ర మాదేవిని అభినందించారు. ఈ సందర్భంగా ఉదయ భాను ఆయన మాట్లాడుతూ సీనియర్ నాయకులు వత్సవాయి మండలం ఎంపీపీ చంబెటి వెంకటేశ్వర్లు మరణం పార్టీకి తీరని లోటు అని వారు వత్సవాయి మండలానికి చేసిన కృషి ఎనలేనిది అన్నారు .వత్స వాయి మండల ఎంపీపీగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయన మరణాంతరం నూతన ఎంపీ పీగా ఎన్నికైన కొలుసు రమాదేవి మండల సమగ్ర అ భివృద్ధికి కృషిచేసి పార్టీకి, మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మండల పరిషత్ సభ్యులంద రినీ కలుపుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ, జడ్పిటిసి యేసుపోగు దేవమని,మం డల పార్టీ అధ్యక్షులు గాదేల రామారావు,వైస్ ఎంపీ పీలు కాటేపల్లి రామలక్ష్మి,, వివిధ గ్రామాల ఎంపీటీసీ లు,సర్పంచులు,సొసైటీ అధ్యక్షులు,వైఎస్ఆర్ కాం గ్రె స్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నా రు.

## జగనన్న సురక్ష క్యాంపులో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



అంజిచర్ల జూలై 13 ప్రజాపాలన ప్రతినిధి రాష్ట్ర వ్యా ప్తంగా పరిపాలన ప్రజలకు చేరువలో అవటానికి ప్రవే శపెట్టిన జగనన్న సురక్ష క్యాంపులలో స్థానిక ఎమ్మెల్యే మనిద్దర జగన్ మోహన్ వు పాల్గొన్నారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలన పారదర్శకతకు నిదర్శనమన్నారు. అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ప్ర భుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సు రక్ష కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రభుత్వం అందిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నా యని.సాంకేతిక కారణాలవల్ల ఇంకా ఏ విధమైన సర్టి ఫికెట్లు మంజూరు కాకపోయినా ఈ సురక్ష కార్యక్ర మం ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. జ నన, మరణ, కుల, ఆదాయ వంటి 11 రకాల సిటిజన్ సర్వీసులు అందించటం జరుగుతుందని చెప్పారు. ప్ర జలు కూడా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని స ద్వినియోగం చేసుకోవాలని కోరారుఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ బామ్మర్దికి అండగా మెగా నిర్మాత..

టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ బామ్మర్ది నార్నే నితిన్ హీరోగా తన కెరీర్ ని మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆయన మొదటి సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఆ సినిమాకి శ్రీశ్రీశ్రీ రాజా వారు అనే పేరును ఖరారు చేశారు. ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుంటోంది. ఈ మూవీ విడుదలకు ముందే ఆయన మరో సినిమాని లైన్ లో పెట్టారు. ఆయన రెండో సినిమాని ఈ రోజు గ్రాండ్ గా లాంఛ్ చేశారు. గీతా ఆర్ట్స్ అనుబంధం సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్లో రూపొందనుంది. ప్రముఖ స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ విద్యా కొప్పినీడి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశాన్ని కూడా ఈరోజు చిత్రీకరించారు. కాగా ముహూర్తపు సన్నివేశాన్ని ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ స్వయంగా క్లాప్ కొట్టగా దిల్ రాజు కెమేరా స్విచ్ ఆన్ చేసి మూవీ ప్రారంభించడం విశేషం. ముహూర్తపు సన్నివేశం అంటే తొలి




షాట్ కి డైరెక్టర్ చందూ మెండేటి దర్శకత్వం వహించారు. ఈ మూవీకి అంజిబాబు కంచిపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో నితిన్ సరసన నయన్ సారిక హీరోయిన్ గా నటిస్తోంది. పక్కా పల్లెటూరు ప్రేమ కథగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఓ అందమైన పోస్టర్ ని కూడా విడుదల చేశారు. ఓ దేవాలయం కొబ్బరి చెట్లతో ఈ పోస్టర్ చాలా అందంగా కనపడుతోంది. కాగా ఈ మూవీకి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్గా పనిచేస్తున్న ఈ చిత్రానికి నమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా రామ్ మిర్యాల సంగీతాన్ని సమకూరుస్తున్నారు. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు. ఇక త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనున్నారు. మరి నితిన్ టాలీవుడ్ లో ఎంత వరకు సక్సెస్ అవుతారో తెలియాలంటే కొంతకాలం ఎదురుచూడక తప్పదు.

# ఇంట్రెస్టింగ్ టైటిల్ తో నాని నెక్స్ట్ మూవీ!




నేచురల్ స్టార్ నాని మరియు గార్జియస్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ కొత్త దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వం లో ఒక సినిమా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. సినిమా టైటిల్‌ను ప్రకటించేందుకు ప్రధాన నటీనటులు ఉన్న అందమైన టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ నేడు తాజాగా విడుదల చేశారు. సింపుల్‌గా, క్యాచీగా సాగే ఈ చిత్రానికి హాయ్ నాన్న అనే టైటిల్‌ను ఖరారు చేసింది చిత్రబృందం. రిలీజ్ చేసిన వీడియో ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటుంది. సినిమా ఎమోషనల్ రైడ్‌గా ఉంటుందని వీడియో ను చూస్తే తెలుస్తోంది. హేషామ్ అబ్దుల్ వహాబ్ యొక్క స్కోర్ గ్లింప్స్ ను వేరే లెవెల్ కి తీసుకెళ్ళింది. వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, మూర్తి కెఎస్ నిర్మించిన ఈ సినిమాలో బేబీ కియారా ఖన్నా కీలక పాత్ర పోషిస్తుంది. ఈ చిత్రం 5 భాషల్లో డిసెంబర్ 21, 2023న ప్రపంచవ్యాప్తంగా దియేటర్ల లో విడుదల కానుంది.

# "ఖుషీ" లోని ఆరాధ్య సాంగ్ కి సూపర్ రెస్పాన్స్!




టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో, స్టార్ హీరోయిన్ సమంత లేడీ లీడ్ రోల్ లో నటిస్తున్న లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ ఖుషి. ఈ చిత్రం ను సెప్టెంబర్ 1, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం నుండి సెకండ్ సింగిల్ ను నిన్న రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ఆరాధ్య పాట రిలీజ్ అయి ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటుంది. ఇప్పటి వరకూ ఈ పట్టేఅక్షం%అ% 5 మిలియన్స్ కి పైగా వ్యూస్ వచ్చాయి. అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు. శివ నిర్వాణ దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# మీర్జాపూర్ బీనా ఆంటీ ఫ్యాన్స్ కి గుడ్ న్యూస్


అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అయిన మీర్జాపూర్ రెండు సీజన్ లకు అన్ని భాషల్లో కూడా ఫ్యాన్స్ ఉన్నారు. ఒక మంచి పొలిటికల్ కంటెంట్ ను అడల్ట్ కంటెంట్ తో బూతు డైలాగ్స్ తో మిర్జాపూర్ వెబ్ సిరీస్ లో చూపించారు. మొదటి సీజన్ కి సూపర్ హిట్ టాక్ రావడంతో రెండవ సీజన్ ను తీసుకు వచ్చారు. 2018 లో మొదటి సీజన్ రాగా.. రెండవ సీజన్ గత ఏడాది స్ట్రీమింగ్ అయింది. రెండవ సీజన్ లో కథను ముగించినట్లు గా చూపించారు. దాంతో సీజన్ 3 ఉండక పోవచ్చు అని అంతా అనుకున్నారు. కానీ తాజాగా రసికా దుగల్ అలియాస్ బీనా ఆంటీ



మూడవ సీజన్ పై స్పష్టతనిచ్చింది. ఇప్పటికే మూడో మిర్జాపూర్ షూటింగ్ పూర్తి అయినట్లుగా ఆమె పేర్కొంది. మిర్జాపూర్ లో మరీ బోల్డ్ కంటెంట్ లో నటించి విమర్శలు ఎదుర్కొన్న ఈమె మరో వైపు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ను సొంతం చేసుకుంది. బోల్డ్ కంటెంట్ కి పెట్టింది పేరు అన్నట్లుగా నిలిచిన రసికా దుగల్ మూడవ సీజన్ లో కూడా ఏమాత్రం తగ్గకుండా బోల్డ్ సన్నివేశాల్లో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. మిర్జాపూర్ సిరీస్ లో భర్తతో పడక సుఖం లేని బీనా ఆంటీ పనివాడి తో అక్రమ సంబంధం పెట్టుకున్న పాత్రలో కనిపించింది. అంతే కాకుండా వారసుడి కోసం మామతో కూడా శృంగారంలో పాల్గొన్న సన్నివేశాల్లో నటించడం ద్వారా ఆ పాత్ర చాలా ఫేమస్ అయింది. అందుకే మీర్జా పూర్ మళ్లీ వస్తుంది అనగానే రసికా దుగల్ పాత్ర గురించి చర్చ జరుగుతోంది. తాజాగా మిర్జాపూర్ సీజన్ 3 డబ్బింగ్ ను ముగించినట్లు పేర్కొంది. ఇప్పటికే షూటింగ్ ముగిసిందని రసికా దుగల్ పేర్కొంది. అంతే కాకుండా మీర్జాపూర్ సీజన్ 3 స్ట్రీమింగ్ కోసం వెయిట్ చేస్తున్నట్లుగా చెప్పుకొచ్చింది. మొత్తానికి అన్ని భాషల బీనా ఆంటీ ఫ్యాన్స్ కి... మిర్జాపూర్ ఫ్యాన్స్ కి ఇది పెద్ద గుడ్ న్యూస్ అని చెప్పాలి.

# మెల్లగా "జైలర్" ఫస్ట్ సింగిల్ కి అదురుతున్న రెస్పాన్స్..!

కోలీవుడ్ సూపర్ స్టార్ తలైవర్ రజినీకాంత్ హీరోగా మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న సాలిడ్ అండ్ గ్రాండ్ మల్టీ స్టారర్ చిత్రం "జైలర్". మరి భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం నుంచి రీసెంట్ గానే మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ అందించిన ఫస్ట్ సింగిల్ కావాలయ్యా ని రిలీజ్ చేయగా దానికి ముందు మిక్స్డ్ రెస్పాన్స్ అయితే వచ్చింది. కానీ నెమ్మదిగా ఇందులో హుక్ స్టెప్ బాగా వైరల్ కావడంతో టోటల్ సాంగ్ ఇప్పుడు చార్ట్ బస్టర్ అయ్యింది. ఇక లేటెస్ట్ గా అయితే 30 మిలియన్ వ్యూస్ ని ఇది క్రాస్ చేసేసి దూసుకెళ్తుంది. మొత్తానికి అయితే ఈ సాంగ్ ఇపుడు ఓ స్లో పాయిజన్ లా ఎక్కుతుందని చెప్పాలి. ఇక ఈ చిత్రంని అయితే సన్ పిక్చర్స్ వారు నిర్మాణం వహిస్తుండగా ఈ ఆగస్ట్ 10న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఇక ఈరోజు రెండో సాంగ్ పై అప్డేట్ రానుంది.




# రానా - తేజ.. మరో సీనియర్ హీరో



టాలీవుడ్ ఇండస్ట్రీలోని ప్రముఖ నటుల్లో రానా ఒకరు. సోలో హీరోగా వచ్చిన సినిమాలతో పోలిస్తే.. ఆయనకు మల్టీస్టారర్గా చేసిన సినిమాలే భారీ హిట్స్ సాధించాయి. అలాగే మంచి పేరును తెచ్చిపెట్టాయి. అయితే ఇప్పుడాయన మరో మల్టీస్టారర్కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం అందింది. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయట. దర్శకుడు తేజ.. ప్రముఖ నిర్మాత సురేశ్ బాబు రెండో కుమారుడు అభిరామ్ను పరిచయం చేస్తూ ఓ సినిమా చేసిన సంగతి తెలిసిందే. 'అహింస' పేరుతో వచ్చిన ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర ఫెయిల్ అయింది. అదే సమయంలో తేజ.. సురేశ్ బాబు పెద్ద కుమారుడు విలక్షణ నటుడు రానా దగ్గుబాటితో 'రాక్షస రాజు' ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అయితే ఈ సినిమాలో మరో హీరోకు ఛాన్స్ ఉందని తెలుస్తోంది. అది మరెవరో కాదు సీనియర్ హీరో డాక్టర్ రాజశేఖర్ అని ప్రచారం సాగుతోంది. రానా హీరోగా చేస్తుండగా.. మరో కీలక పాత్ర కోసం రాజశేఖర్ను తీసుకున్నేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ఇప్పటికే రాజశేఖర్తో చర్చలు జరిపారని.. ఆయన కూడా సుముఖంగానే ఉన్నట్లు తెలిసింది. రాజశేఖర్.. రానా దగ్గుబాటికి అన్నయ్య పాత్రలో కానపడొచ్చని కూడా అంటున్నారు. త్వరోలోనే అధికార ప్రకటన వచ్చే అవకాశముంది. ప్రస్తుతం ఈ వార్త తెలుసుకుంటున్న సినీ ప్రియులకు ఆ కాంబోపై ఆసక్తి ఏర్పడింది. ఇకపోతే రానా గతంలో 'నేనే రాజు నేనే మంత్రి' సినిమాను దర్శకుడు తేజతో చేశారు. పొలిటికల్ థ్రిల్లర్గా రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్గా నిలిచింది. రానా కెరీర్లో మంచి హిట్గా నిలిచింది. ఇప్పుడీ మల్టీస్టారర్ సినిమా కూడా గట్టి హిట్ను అందుకుంటే.. అటు తేజకు ఇటు రానాకు మంచి ప్లస్ అవుతుంది. ఇక రాజశేఖర్ విషయానికొస్తే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన నటన డైలాగ్లతో ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. వయసుకు తగ్గ పాత్రలతో విభిన్న కథలు చేస్తూ ఆడియెన్స్ను మెప్పిస్తున్నారు. ఆ మధ్యలో 2019లో ఆయనకు కల్కి బిగ్గెస్ట్ హిట్గా నిలిచిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత అర్జున దెయ్యం శేఖర్ వంటి చిత్రాలతో మెప్పించారు. ఓ వెబ్సిరీస్లోనూ నటించారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.